RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :326 సోమవారం , మార్చి 23, 2026, పేజీలు -20 వెల :5/-

# రైతు భరోసా నిధులు విడుదల
# సీఎం రేవంత్ రెడ్డి

- రైతు భరోసా పథకం కింద తొలి విడత నిధులు విడుదల
- సోమవారం రైతుల బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు
- ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు ఆపబోమని సీఎం రేవంత్ హామీ
- పంట మార్పిడి అవసరమని రైతులకు సూచించిన ముఖ్యమంత్రి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది. రైతు భరోసా పథకం కింద సాగుకు ఆర్థిక సాయం అందించేందుకు తొలి విడత నిధులను విడుదల చేసింది. సిద్దిపేట జిల్లా నర్మెటలో ఆదివారం జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.3,590 కోట్లను విడుదల చేశారు. ఆదివారం బ్యాంకులకు సెలవు కావడంతో, ఈ మొత్తం సోమవారం రైతుల ఖాతాల్లో జమ - మిగతా2లో

## రాజీనామాకు ముహూర్తం ఖరారు చేసిన జీవన్ రెడ్డి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్‌రెడ్డి పార్టీని వీడాలని సంచలన నిర్ణయం తీసుకున్నారు. గత 20 నెలలుగా పార్టీలో తీవ్ర అవమానాలు, మానసిక క్షోభ అనుభవిస్తున్నానని, ఇకపై కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 25న కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు జగిత్యాల జిల్లాకు చెందిన తన ముఖ్య అనుచరులు, కార్యకర్తలకు ఆయన ఒక లేఖ రాశారు. - మిగతా2లో

## చమురు, గ్యాస్ సరఫరా పై ఢిల్లీలో ప్రధాని మోదీ ఉన్నతస్థాయి సమీక్ష



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశంలో పెట్రోలియం, ముడి - మిగతా2లో

## 100కు పైగా సీట్లతో కేరళలో గెలుపు మాదే: కాంగ్రెస్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** అసెంబ్లీ ఎన్నికల వేళ కేరళ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. బీజేపీకి కాంగ్రెస్, రాహుల్ గాంధీ బి-టీమ్ అంటూ కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ చేసిన ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఏజెన్సీల నుంచి ఉపశమనం పొందిన విజయన్ ఎలా రాహుల్‌ను ప్రశ్నిస్తారని ఆ పార్టీ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. - మిగతా2లో



## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం మారనున్న పాలిటెక్నిక్, ఐటీఐల భవిష్యత్

STATE BOARD OF TECHNICAL EDUCATION AND TRAINING TELANGANA

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి విద్యలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో, రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కాలేజీలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను (గతంలో ఐటీఐలు) తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏకీకరణతో నైపుణ్య శిక్షణకు సంబంధించిన అన్ని సంస్థలు ఒకే గొడుగు కిందకు రానున్నాయి. - మిగతా2లో


## బడ్జెట్ కేటాయింపుల పై బీఆర్ఎస్ ఆగ్రహం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఈనెల 20న తెలంగాణ బడ్జెట్-2026ను కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క రూ.3.24లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అయితే, ఈ బడ్జెట్ కేటాయింపుల పై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఉద్యోగులు, నిరుద్యోగులు సహా మహిళలకు మెండిచెయ్యి చూపించారని - మిగతా2లో




## విదేశీ జోక్యం వద్దు.. భారత్‌కు ఇరాన్ కీలక ప్రతిపాదన

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో కీలక నౌకాయాన మార్గాలను సురక్షితంగా, తెరిచి ఉంచాల్సిన ఆవశ్యకతను ప్రధాని నరేంద్ర మోదీ నొక్కిచెప్పారు. శనివారం ఆయన ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ ప్రాంతంలోని కీలక మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను ఖండించారు. హర్మూజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించడంతో ప్రపంచ - మిగతా2లో



## జూబ్లీహిల్స్ రోడ్డు విస్తరణ పనులకు హైకోర్టు బ్రేక్




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** నగరంలోని బంజారాహిల్స్ విరించి ఆసుపత్రి నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు చేపట్టాలనుకున్న రోడ్డు విస్తరణ పనులకు హైకోర్టు తాత్కాలికంగా అడ్డుకట్ట వేసింది. ఈ ప్రాజెక్టు కోసం జీహెచ్ఎంసీ చేపట్టిన భూసేకరణ - మిగతా2లో

## బంజారాహిల్స్‌లో బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ హల్‌చల్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఏపీలోని అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ హైదరాబాద్‌లో కలకలం సృష్టించారు. నగరంలోని బంజారాహిల్స్‌లో ఉన్న ఓ వివాదాస్పద స్థలం వద్ద ఆయన హంగామా చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. - మిగతా2లో




## అమెరికా ఆంక్షల ఫలితం మరోసారి అంధకారంలోకి క్యూబా

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కరేబియన్ దేశం క్యూబా మరోసారి అంధకారంలోకి జారుకుంది. దేశవ్యాప్తంగా విద్యుత్ సరఫరా చేసే జాతీయ గ్రిడ్ (నేషనల్ ఎలక్ట్రిక్ పవర్ సిస్టమ్) శనివారం సాయంత్రం పూర్తిగా కుప్పకూలింది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 6:32 - మిగతా2లో

## తెలంగాణలో బిల్డింగ్ రూల్స్‌లో కీలక మార్పులు.. టీడీఆర్ పై కొత్త గైడ్‌లైన్స్ జారీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణలో భవన నిర్మాణ నిబంధనలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) వినియోగంపై కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు 21 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తు ఉన్న భవనాలను ఇకపై హైరైజ్‌గా పరిగణించనున్నట్లు స్పష్టం చేసింది. - మిగతా2లో

## రాజీనామాకు ముహూర్తం ఖరారు చేసిన జీవన్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

"అవమానాలు భరిస్తూ పార్టీలో కొనసాగలేను"అని ఆ లేఖలో తన ఆవేదనను జీవన్‌రెడ్డి వ్యక్తం చేశారు. పార్టీలో తనకు రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు సృష్టిస్తున్నారని, ఇది మానసికంగా ఎంతో బాధించిందని ఆయన వాపోయారు. తన భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై త్వరలోనే స్పష్టత ఇస్తానని జీవన్‌రెడ్డి తెలిపారు. స్థానిక నేతలు, కార్యకర్తలతో సమావేశమై, వారి సలహాలు సూచనలు తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం ప్రకటిస్తానని లేఖలో పేర్కొన్నారు. "నా రాజకీయ ప్రస్థానంలో మీ తోడు, మార్గదర్శనం కావాలి" అని ఆయన కార్యకర్తలను కోరారు. జీవన్‌రెడ్డి రాజీనామా ప్రకటనతో ఆయన ఏ పార్టీలో చేరతారనే దానిపై జగిత్యాల జిల్లా రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఆయన నిర్ణయం స్థానిక రాజకీయాల పై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని ఆసక్తిగా చర్చించుకుంటు న్నారు.

## 100కు పైగా సీట్లతో కేరళలో గెలుపు మాదే: కాంగ్రెస్

-మొదటిపేజీ తరువాయి

ఆదివారం నాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ కార్పొరేట్ ప్రయోజనాలపై నిరంతరం పార్లమెంటులో రాహుల్ గాంధీ నిలదీస్తూనే ఉన్నారని చెప్పారు. బీజేపీకి, ఎల్‌డీఎఫ్ సారథ్యంలోని కమ్యూనిస్టు పార్టీకి మధ్య అవగాహన ఉండే అవకాశం ఉందన్నారు. ఇందువల్లే పినరయి విజయన్ ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. 'కేరళలో కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్)కు అనుకూలంగా గాలులు వీస్తున్నారు. పదేళ్లుగా ఎల్‌డీఎఫ్‌కు అధికారం ఇచ్చినది చాలని ప్రజలు చాలా స్పష్టమైన అవగాహనతో ఉన్నారు. రాబోయే ఎన్నికల్లో యూడీఎఫ్ 100కు పైగా సీట్లలో గెలుస్తుంది' అని వేణుగోపాల్ ధీమా వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ వైఫల్యాలను ప్రతిక్షణం రాహుల్ గాంధీ ఎండగడుతున్నారని, ఆ విషయం దేశ ప్రజలందరీ తెలుసునని వేణుగోపాల్ అన్నారు. అలాంటి రాహుల్ పై పినరయి ఆరోపణలు ఆయన దయనీయ పరిస్థితిని చాటుతున్నాయని ఆక్షేపణ తెలిపారు. యూడీపీ గెలుపు తథ్యమని తెలియడం వల్లే సీఎం ఆరోపణలకు దిగుతున్నారని అన్నారు. 140 మంది సభ్యుల కేరళ అసెంబ్లీకి ఒకే విడతలో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుంది. మే 4న ఫలితాలు వెలువడతాయి.

## బడ్జెట్ కేటాయింపుల పై బీఆర్ఎస్ ఆగ్రహం

-మొదటిపేజీ తరువాయి

ఉద్యోగులు, నిరుద్యోగులు సహా మహిళలకు మొండిచెయ్యి చూపించారని ఆగ్రహించారు. గొప్పగా చెప్పుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికీ సరైన నిధులు కేటాయించలేదని విమర్శలు గుప్పించారు. తాజాగా బీఆర్ఎస్ పార్టీ సైతం బడ్జెట్ కేటాయింపులపై మరోసారి విమర్శలు గుప్పించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ఈ బడ్జెట్‌లో కూడా ఆరు గ్యారెంటీలకు ఘోరీ కట్టారని, డిక్లరేషన్లకు పాతర వేశారని, సంక్షేమ పథకాలకు సమాధి కట్టారంటూ మండిపడింది. మోసకారి కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీయా లంటూ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. మహిళలకు రూ.2500, విద్యార్థిను లకు స్కూటీలు, తులం బంగారం ఇస్తామని గుండు సున్నా కేటాయిం చారంటూ బీఆర్ఎస్ ఆగ్రహించింది. రైతన్నలను దగా చేశారని.. రూ.15వేల రైతు భరోసా, రూ.500పంట బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశారంది. కౌలు రైతులు, రైతు కూలీలకూ మొండిచెయ్యి చూపించారని మండిపడింది. రూ.4వేల నిరుద్యోగ భృతి, 2లక్షల ఉద్యోగాలు ఎగ్గొట్టారని, 5లక్షల విద్యా భరోసా కార్డుల పేరుతో పది, ఇంటర్, డిగ్రీ విద్యార్థులనూ మోసం చేశారని విమర్శించింది. సబ్బండ వర్గాలకూ బడ్జెట్‌లో కాంగ్రెస్ సర్కార్ ద్రోహం చేసిందంటూ బీఆర్ఎస్ మండిపడింది. ఎస్సీ, ఎస్టీలకు సైతం రూ.12లక్షల పేరుతో మోసం చేశారని.. వారికి 70 శాతం నిధుల కోత పెట్టారంటూ ఆగ్రహించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది బీఆర్ఎస్ పార్టీ. కాగా, ఈ ట్వీట్‌ను కేటీఆర్ రీట్వీట్ చేశారు.

## తెలంగాణలో బిల్డింగ్ రూల్స్‌లో కీలక మార్పులు..టీడీఆర్ పై కొత్త గైడ్‌లైన్స్ జారీ

-మొదటిపేజీ తరువాయి

నిర్మాణ రంగంలో పారదర్శకత, క్రమబద్ధీకరణ లక్ష్యంగా ఈ మార్పులు చేసినట్లు తెలుస్తోంది. కొత్త నిబంధనల ప్రకారం 2000 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో అదనపు అంతస్తుల నిర్మాణానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. 40 అడుగుల రోడ్డు వద్ద 3 అంతస్తులు, 60 అడుగుల రోడ్డు వద్ద 4, 80 అడుగుల రోడ్డు వద్ద 5 అదనపు అంతస్తుల నిర్మాణానికి అనుమతి ఇచ్చింది. అయితే, 10 అంతస్తులు దాటిన భవనాలకు టీడీఆర్ వినియోగాన్ని తప్పనిసరి చేసింది. 20 అంతస్తులు దాటిన భవనాలకు 5 శాతం టీడీఆర్ లోడింగ్ కల్పించారు. 750 నుంచి 2000 చదరపు మీటర్ల ప్లాట్లలో నిర్మించే 18 నుంచి 21 మీటర్ల ఎత్తున్న భవనాలకు టీడీఆర్ వాడకాన్ని తప్పనిసరి చేశారు. నాన్ హైరైజ్ భవనాలకు టీడీఆర్ ద్వారా సెట్‌బ్యాక్‌లో సడలింపులు ఇవ్వగా, హైరైజ్ భవనాల్లో 10 శాతం వరకు సెట్‌బ్యాక్ రిలాక్సేషన్‌కు అనుమతించారు. భవన నిర్మాణ అనుమతి కోసం దరఖాస్తు చేసే సమయంలోనే 50 శాతం టీడీఆర్ సమర్పించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. మిగిలిన 50 శాతాన్ని ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీకి ముందు చెల్లించాల్సి ఉంటుందని తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మార్పులు నిర్మాణ రంగంపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది.

## జూబ్లీహిల్స్ రోడ్డు విస్తరణ పనులకు హైకోర్టు బ్రేక్

-మొదటిపేజీ తరువాయి

ప్రక్రియలో నిబంధనలు పాటించలేదని దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం, తదుపరి చర్యలన్నీ వెంటనే నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, జీహెచ్ఎంసీని ఆదేశించింది. విచారణ సందర్భంగా జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. భూసేకరణ చట్టం సెక్షన్ 21 ప్రకారం బాధితులకు నోటీసులు జారీ చేసేంత వరకు వారి ఆస్తులను స్వాధీనం చేసుకోవద్దని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో పారదర్శకత లోపించిందని అభిప్రాయపడింది. మార్చి 6న జారీ చేసిన నోటిఫికేషన్‌లో పునరావాస ప్రాంతం గురించి ప్రస్తావించకపోవడాన్ని తప్పుబట్టింది. భూసేకరణ నోటిఫికేషన్‌ను కేవలం వెబ్‌సైట్‌లో కాకుండా, ఎక్కువ సర్క్యులేషన్ ఉన్న రెండు దినపత్రికల్లో (ఒకటి తప్పనిసరిగా తెలుగు పత్రిక అయి ఉండాలి) ప్రచురించాలని సూచించింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం రోడ్డు విస్తరణ ప్రణాళికను పునఃసమీక్షిస్తున్నట్లు తెలిసింది. కోర్టు సూచించిన విధంగా చట్టపరమైన చిక్కులు లేకుండా ముందుకు వెళ్లేందుకు, ప్రముఖ తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# రైతు భరోసా నిధులు విడుదల సీఎం రేవంత్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

ఈ మొత్తం సోమవారం రైతుల ఖాతాల్లో జమ అవుతుందని ప్రభుత్వం తెలిపింది. రైతు భరోసా పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 1.50 కోట్ల ఎకరాలకు గాను రూ.9,000 కోట్లు కేటాయించింది. ఇందులో భాగంగా మొదటి విడతను విడుదల చేయగా, మరో 20 రోజుల్లో రెండో విడతగా రూ.2,650 కోట్లు, ఆ తర్వాత మరో 20 రోజుల్లో మిగిలిన రూ.2,760 కోట్లను విడుదల చేయనున్నట్టు సీఎం ప్రకటించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు ఎకరానికి ఏటా రూ.12,000 చొప్పున పెట్టుబడి సాయం అందుతుంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, రైతుల సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల సంక్షేమానికి నెలకు రూ.2,533 కోట్లు ఖర్చు చేస్తే, తమ ప్రభుత్వం నెలకు రూ.5,500 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతుల కళ్లలో ఆనందం చూడటమే తమ లక్ష్యమని ఆయన అన్నారు. పంట నష్టపోయిన రైతులకు కూడా పరిహారం అందిస్తున్నామని చెప్పారు. వరి ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని సీఎం వెల్లడించారు. ఈ సీజన్‌లో ప్రభుత్వం 71 లక్షల టన్నుల వరి ధాన్యాన్ని సేకరించిందని, అయితే కేంద్ర ప్రభుత్వం 50 లక్షల టన్నులకు మించి కొనుగోలు చేయడం లేదని విచారం వ్యక్తం చేశారు. రైతులు వరికే పరిమితం కాకుండా పంట మార్పిడిపై దృష్టి సారించాలని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతులు పండించే అన్ని పంటలకు లాభాలు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# చమురు, గ్యాస్ సరఫరా పై ఢిల్లీలో ప్రధాని మోదీ ఉన్నతస్థాయి సమీక్ష

-మొదటిపేజీ తరువాయి

దేశంలో పెట్రోలియం, ముడి చమురు, గ్యాస్, విద్యుత్, ఎరువుల రంగాల్లో సరఫరాకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడటంపై ఈ సమావేశంలో ప్రధానంగా దృష్టి సారించారు. ఈ కీలక రంగాల్లో సరఫరా వ్యవస్థను నిరంతరాయంగా కొనసాగించడం, లాజిస్టిక్స్‌ను పటిష్టం చేయడం, పంపిణీ వ్యవస్థలను క్రమబద్ధీకరించడం వంటి అంశాలపై చర్చించారు. దేశ ఇంధన భద్రతను కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలను అధికారులు ప్రధానికి వివరించారు. అంతర్జాతీయ మార్కెట్లలోని ఒడుదొడుకుల ప్రభావం వినియోగదారులు, పరిశ్రమల పై పడకుండా ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని ఉన్నతాధికారులు తెలిపారు. తగినన్ని నిల్వలను కొనసాగించేందుకు, సరఫరా గొలుసును బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రపంచ ఇంధన వాణిజ్యంలో కీలకమైన హార్ముజ్ జలసంధి వంటి సముద్ర మార్గాలకు అంతరాయం కలగవచ్చనే ఆందోళనల నేపథ్యంలో ఈ సమీక్ష ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాలపై ప్రధాని మోదీ ఒకరోజు ముందే ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. శాంతి, స్థిరత్వం అవసరాన్ని నొక్కిచెప్పడంతో పాటు, అంతర్జాతీయ నౌకాయాన మార్గాలను సురక్షితంగా ఉంచాల్సిన ప్రాముఖ్యతను ఆయన వివరించారు. మధ్యప్రాచ్యంపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడంలో భాగంగా, భారతదేశం ఇప్పటికే తన చమురు దిగుమతులను అమెరికా, రష్యా, నైజీరియా వంటి దేశాల నుంచి పెంచుకుంది. ప్రస్తుతం మన చమురు దిగుమతుల్లో దాదాపు 70 శాతం గల్ఫ్ యేతర దేశాల నుంచే వస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఎల్‌పీజీ సరఫరాలో ఇబ్బందులు రాకుండా అమెరికా నుంచి కూడా దిగుమతులు చేసుకుంటున్నామని, వినియోగదారుల స్థాయిలో సరఫరాకు ఎలాంటి అంతరాయం లేదని వారు స్పష్టం చేశారు.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం మారనున్న పాలిటెక్నిక్, ఐటీఐల భవిష్యత్

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 113 ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీలు స్కిల్స్ వర్సిటీ కిందకు రానున్నాయి. దీని ఫలితంగా, ఇప్పటివరకు ఈ కాలేజీల సిలబస్, పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి (ఎస్‌బీటీఈటీ) రద్దు కానుంది. అదేవిధంగా, కార్మిక శాఖ పరిధిలోని 63 ప్రభుత్వ ఏటీసీలు, 219 ప్రైవేట్ ఐటీఐలు కూడా ఈ వర్సిటీ పరిధిలోకి చేరనున్నాయి. ఈ సమగ్ర మార్పుల్లో భాగంగా, ఇప్పటివరకు పరిశ్రమల శాఖ కింద ఉన్న స్కిల్స్ యూనివర్సిటీని ఇకపై ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ విద్యా కమిషన్ అందించిన 'విద్యా విధానం-2026' సిఫార్సులకు అనుగుణంగా ఈ ఏకీకృత వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటు, ఇంటర్మీడియట్ స్థాయిలోని ఒకేషనల్ కోర్సులు, విదేశాల్లో ఉపాధి కల్పించే తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టీఓఎమ్‌సీఓఎమ్) కూడా ఈ నూతన వ్యవస్థలో భాగం కానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా సిలబస్ రూపకల్పనలో పరిశ్రమల అవసరాలకు ప్రాధాన్యత లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. గత ఏడాది ఆగస్టులో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి దీనికి ఛాన్సలర్‌గా వ్యవహరిస్తుండగా, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. ప్రస్తుతం గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో తాత్కాలికంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ వర్సిటీ కోసం, ఫ్యూచర్ సిటీలో 58 ఎకరాల్లో శాశ్వత ప్రాంగణాన్ని నిర్మిస్తున్నారు. ఈ అధికార బదిలీ, విలీన ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు ఏడాది సమయం పట్టవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మార్పులతో తెలంగాణ యువత అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను సాధించేందుకు మార్గం సుగమం అవుతుంది.

# విదేశీ జోక్యం వద్దు.. భారత్‌కు ఇరాన్ కీలక ప్రతిపాదన

-మొదటిపేజీ తరువాయి

హార్మూజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించడంతో ప్రపంచ ఇంధన సరఫరా గొలుసుకు తీవ్ర అంతరాయం కలుగుతున్న తరుణంలో ఈ సంభాషణకు ప్రాధాన్యత ఏర్పడింది. పండుగ సీజన్ పశ్చిమాసియాలో శాంతి, సుస్థిరత, శ్రేయస్సును తీసుకురావాలని ఆశిస్తున్నట్లు ఈద్, నౌరోజ్ శుభాకాంక్షలు తెలుపుతూ మోదీ అన్నారు. "ఈ ప్రాంతంలో కీలక మౌలిక సదుపాయాలపై దాడులను ఖండిస్తున్నాను. ఇవి ప్రాంతీయ సుస్థిరతకు ముప్పు కలిగించడమే కాకుండా ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తాయి. నౌకాయాన స్వేచ్ఛను కాపాడటం, షిప్పింగ్ మార్గాలను సురక్షితంగా ఉంచడం చాలా ముఖ్యం" అని మోదీ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఇరాన్‌లోని భారత పౌరుల భద్రతకు ఆ దేశం అందిస్తున్న మద్దతును ప్రశంసించారు. గత పది రోజుల్లో మోదీ, పెజెష్కియాన్ మధ్య ఇది రెండో ఫోన్ సంభాషణ కావడం గమనార్హం. ఈ చర్చల సందర్భంగా ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఒక కీలక ప్రతిపాదన చేశారు. విదేశీ జోక్యం లేకుండా పశ్చిమాసియా దేశాలతో కూడిన ఒక ప్రాంతీయ భద్రతా ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం ద్వారా శాంతి, సుస్థిరతలను సాధించవచ్చని ఆయన సూచించారు. ప్రస్తుతం బ్రిక్స్ కూటమికి అధ్యక్షత వహిస్తున్న భారత్, తన "స్వతంత్ర హోదా"ను ఉపయోగించి ఇరాన్ పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులను ఆపాలని కోరారు. ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోకుండా నిరోధించేందుకే సైనిక చర్యలు తీసుకుంటున్నామన్న అమెరికా వాదనలను ఆయన తోసిపుచ్చారు. దివంగత సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అణ్వాయుధాలను తీవ్రంగా వ్యతిరేకించారని, వాటి తయారీకి వ్యతిరేకంగా మతపరమైన, పరిపాలనాపరమైన ఆదేశాలు జారీ చేశారని గుర్తుచేశారు. మరోవైపు భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీతో మాట్లాడి పశ్చిమాసియా పరిణామాలపై చర్చించారు. హార్మూజ్ జలసంధి దిగ్బంధనంతో ప్రపంచ చమురు, ఎల్ఎన్‌జీలో దాదాపు 20 శాతం రవాణా నిలిచిపోవడంతో అంతర్జాతీయంగా ధరలు భారీగా పెరిగాయి. ఈ సంక్షోభాన్ని చల్లార్చేందుకు ప్రధాని మోదీ ఒమన్, జోర్డాన్, ఫ్రాన్స్, మలేషియా అధినేతలతోనూ చర్చలు జరుపుతున్నారు.

# అమెరికా ఆంక్షల ఫలితం... మరోసారి అంధకారంలోకి క్యూబా

-మొదటిపేజీ తరువాయి

సాయంత్రం 6:32 గంటలకు ఈ వైఫల్యం సంభవించడంతో, దాదాపు కోటి మందికి పైగా ప్రజలు చీకట్లోనే గడపాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ వారంలో ఇలా జరగడం ఇది రెండోసారి కాగా, ఈ నెలలో ఇది మూడో అతిపెద్ద బ్లాక్‌అవుట్ కావడం అక్కడి సంక్షోభ తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ ఘటనపై క్యూబా ప్రభుత్వ విద్యుత్ సంస్థ యూనియన్ ఎలక్ట్రికా సోషల్ మీడియా ద్వారా ఒక ప్రకటన విడుదల చేసింది. జాతీయ గ్రిడ్ పూర్తిగా డిస్‌కనెక్ట్ అయిందని, పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపింది. కమాగ్వే ప్రావిన్స్‌లోని న్యూవిటాస్ థర్మోఎలక్ట్రిక్ ప్లాంట్‌లో జనరేటింగ్ యూనిట్ ఒకటి ఊహించని విధంగా విఫలమవడమే ఈ వైఫల్యానికి కారణమని ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయి. ఈ నెల 4న, 16న కూడా ఇలాంటి వైఫల్యాలే దేశాన్ని గంటల తరబడి చీకట్లో ఉంచాయి. ఈ నిరంతర విద్యుత్ సంక్షోభం వెనుక అమెరికా ఆంక్షలు, ఇంధన కొరత ప్రధాన కారణాలుగా ఉన్నాయి. వెనెజువెలా నుంచి రాయితీ ధరలకు అందే చమురు సరఫరా నిలిచిపోవడం క్యూబాను తీవ్రంగా దెబ్బతీసింది. అమెరికా జోక్యంతో వెనెజువెలాలో ప్రభుత్వం మారడంతో ఈ సరఫరా ఆగిపోయింది. మరోవైపు, మెక్సికో కూడా చమురు ఎగుమతులను నిలిపివేసి, కేవలం మానవతా సాయానికే పరిమితమైంది. ఇతర దేశాలు క్యూబాకు చమురు అమ్మితే కఠిన చర్యలు తప్పవని అమెరికా హెచ్చరించడం, ఇరాన్‌తో యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగడం వంటివి ఈ సమస్యను మరింత జఠిలం చేశాయి. క్యూబా ప్రభుత్వం తమ ఆర్థిక ఇబ్బందులకు, విద్యుత్ వైఫల్యాలకు అమెరికా వాణిజ్య ఆంక్షలే కారణమని ఆరోపిస్తుండగా, అమెరికా మాత్రం క్యూబా అనుసరిస్తున్న సోవియట్ తరహా ఆర్థిక విధానాల వైఫల్యమే దీనికి కారణమని వాదిస్తోంది. వాస్తవానికి, దేశంలోని విద్యుత్ మౌలిక సదుపాయాలు చాలా వరకు పాతబడిపోయి, తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. తాజా బ్లాక్‌అవుట్‌తో రాజధాని హవానాతో సహా పలు నగరాల్లో ప్రజలు టార్చ్‌లైట్ల వెలుగులో రోడ్లపైకి రావడం కనిపించింది. ఆసుపత్రులు, తాగునీటి సరఫరా కేంద్రాలు వంటి అత్యవసర సేవలకు ముందుగా విద్యుత్ పునరుద్ధరించే పనులు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. అయితే, ఉత్పత్తి సామర్థ్యం చాలా తక్కువగా ఉండటంతో దేశవ్యాప్తంగా సాధారణ పరిస్థితులు నెలకొనడానికి ఇంకా సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఈ వరుస విద్యుత్ కోతలు క్యూబా ప్రజల దైనందిన జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

# బంజారాహిల్స్‌లో బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ హల్‌చల్

-మొదటిపేజీ తరువాయి

వివరాల్లోకి వెళితే... బంజారాహిల్స్ రోడ్ నంబర్ 2లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ వెనుక ఉన్న ఆనంద్ ప్రభాత్ సొసైటీ స్థలంపై కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఆదివారం ఉదయం సీఎం రమేశ్ తన అనుచరులతో కలిసి ఈ స్థలానికి చేరుకున్నారు. అక్కడ ఉన్నవారిని ఉద్దేశిస్తూ, "వీడియో తీయ్" అంటూ తన సిబ్బందిని ఆదేశిస్తున్న దృశ్యాలు బయటకు వచ్చిన వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆయన రాకతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ వివాదం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ వరకు చేరినట్లు సమాచారం. అయితే, సీఎం రమేశ్ ఆ స్థలానికి ఎందుకు వెళ్లారు? ఈ ఘటనపై ఎవరైనా ఫిర్యాదు చేశారా? అనే పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఈ వ్యవహారంపై పోలీసులు ఆరా తీస్తున్నట్లు సమాచారం.

# నీటి కోసం ప్రపంచం ఒక్కటైంది. ప్రతి చుక్కే భవిష్యత్తు!

-చందానగర్‌లో వరల్డ్ వాటర్ డే సందర్భంగా భారీ అవగాహన కార్యక్రమం

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి , మార్చి 22 (తెలంగాణ పత్రిక)

ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఇండియా ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని అపర్ణ హిల్ పార్క్ గేటెడ్ కమ్యూనిటీలో ఘనంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం మార్చి 22న జరుపుకునే వరల్డ్ వాటర్ డే సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. నీటి ప్రాముఖ్యతను ప్రజలకు వివరించేందుకు ర్యాలీలు, సదస్సులు, చర్చా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టారు. నీరు జీవానికి ఆధారం అనే నినాదంతో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని నీటి సంరక్షణ పై తమ బాధ్యతను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా నిపుణులు మాట్లాడుతూ. భవిష్యత్తు తరాలకు తగిన నీటి వనరులు అందించాలంటే ఇప్పటి నుంచే సంరక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా వర్షపు నీటి సంరక్షణ, చెరువుల






పునరుద్ధరణ, నీటి వృథా నియంత్రణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అపర్ణ హిల్ పార్క్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తాగునీటి కొరత రోజురోజుకీ పెరుగుతోందని, భవిష్యత్తులో నీరు అత్యంత విలువైన వనరుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పట్టణాల్లో భూగర్భ జలాల తగ్గుదల, గ్రామీణ ప్రాంతాల్లో నీటి కొరత వంటి సమస్యలు తీవ్రమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వాలు నీటి సంరక్షణకు పలు పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, ప్రతి వ్యక్తి తన వంతు బాధ్యతగా నీటి వృథాను తగ్గించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఇండియా అధ్యక్షుడు ఎం.నరేంద్ర, కార్యదర్శి టి. కిరణ్, జాయింట్ సెక్రటరీ టీ. నాగరాజు, ఈసీ సభ్యులు శ్రవణ్, మన్మథ రెడ్డి, అనిల్ రెడ్డి, రంగనాథ్ తదితరులు మాట్లాడుతూ ప్రతి చుక్క నీరు అమూల్యం, దాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. మొత్తం మీద, ఈ ప్రపంచ నీటి దినోత్సవం కార్యక్రమం నీటిప్రాముఖ్యతను మరోసారి గుర్తుచేస్తూ,ప్రకృతి వనరులను సంరక్షించుకోవాల్సిన అవసరాన్ని స్పష్టంగా తెలియజేసింది..

# మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం

-ఆరు గ్యారంటీలు,11 డిక్లరేషన్లు అన్నీ మోసమే...
-ఇది అంకెల గారడీ కాదు అంకెలనే మార్చడం.
-ఇదే కాంగ్రెస్ దగాకోరు తనానికి నిదర్శనం...
-మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు

జోగులాంబగద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)

సమావేశంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ .ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్పై బాసు హనుమంతు నాయుడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026 బడ్జెట్ అంకెల గారడీ తప్పా ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని బాసు హనుమంతు నాయుడు విమర్శించారు..దళితులు ,బీసీలు,ఎస్సీ, ఎస్టీలు, మైనారిటీలకు ఈ బడ్జెట్ న్యాయం చేయలేదు అని అన్నారు.బడుగు బలహీన వర్గాల హక్కులను కాల రాసిన బడ్జెట్ ఇది..ఒకవైపు 42% రాజకీయ రిజర్వేషన్ల విషయంలో మోసం చేశారు. మరోవైపు బడ్జెట్ కేటాయింపుల్లో కూడా బీసీలను తీవ్రంగా మోసం చేశారు అని మండిపడ్డారు. బడ్జెట్‌లో బీసీలకు కేవలం 12,511 కోట్లు మాత్రమే కేటాయించడం త్రివ ద్రోహం, ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు ఇస్తామని చెప్పి, మూడు బడ్జెట్ లో కలిపి కేవలం 33,116 కోట్లు మాత్రమే కేటాయించారు అని, బీసీలను ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తున్నారు అని, తక్షణమే బీసీలకు 50 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ అంతా పచ్చి అబద్దాల పుట్ట అన్నారు. ఉమ్మడి పాలమూరుతో పాటు గద్వాల నియోజకవర్గానికి బడ్జెట్ తీవ్ర నిరాశ మిగిల్చిందన్నారు. రూ.3.24లక్షల కోట్ల భారీ బడ్జెట్ అని గొప్పలు చెప్పుకుంటున్నారే తప్పా క్షేత్రస్థాయిలో రైతులు, పేదలకు పైసా ప్రయోజనం లేదని , బడ్జెట్ మొత్తం ముఖ్యమంత్రి ప్రయోజనాల కోసమే అన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాకు ఉపయోగపడే నెట్టెంపాడు, బీమా, జూరాల ప్రాజెక్టు పెండింగ్ పనులకు, కాల్వల ఆధునీకరణకు బడ్జెట్లో పైసా కేటాయించలేదన్నారు. పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రిగా ఉన్నా జిల్లా ప్రాజెక్టులపై వివక్ష చూపించారని ఆరోపించారు .సాగునీటి రంగానికి ఇచ్చిన రూ.22,615 కోట్లు కేవలం పాత బకాయిలకే సరిపోతాయన్నారు. కొత్త ఆయకట్టుకు నీరు అందించే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదన్నారు. ఎకరాకు రూ.15వేలు రైతు భరోసా ఇస్తామని ఓట్లు వేయించుకొని ఇప్పుడు బడ్జెట్లో కేవలం రూ.18వేలకోట్లు కేటాయించడం రైతులను దగా చేయడమే అన్నారు. ఈ నిధులు రాష్ట్రంలోని రైతులందరికీ పెట్టుబడి సహాయం అందించడానికి ఏ మూలకు సరిపోవని అన్నారు. ఈ బడ్జెట్ రైతాంగాన్ని నట్టేట ముంచిందన్నారు. మిగిలిపోయి నా రూ.13వేల కోట్ల నిధుల గురించి బడ్జెట్లో స్పష్టత లేకపోవడం దారుణమైన విషయమన్నారు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం రెండో విడుత నిధుల గురించి బడ్జెట్లో ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విశ్వసనీయత, విజన్ లేదన్నారు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలబెడితే, కాంగ్రెస్ పాలనలో తెలంగాణను తిరోగమనంలోకి నెట్టేశారు అని మండిపడ్డారు.. ప్రభుత్వం కేవలం కాగితపు లెక్కలతో కాలక్షేపం చేస్తుందని విమర్శించారు... ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి, సూర్య గౌడ్, పటేల్ జనార్దన్ రెడ్డి, కౌన్సిలర్లు, చంటన్న ,గువ్వల గోపాల్, జగదీష్, చిత్తారి కిరణ్, భాస్కర్, రాము, నరసింహులు, కోడిగుడ్ల అప్సర్, రాజు, రఘు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు....



# ఇందిరమ్మ బీమా పథకం ప్రజలందరికీ వరం

-అనంత చంద్రశేఖర్ గౌడ్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

చండూరు తెలంగాణ పత్రిక మార్చి 22

తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం శాన నసభ బడ్జెట్ సమావేశంలో శాసనసభ సాక్షిగా డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క 2026 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవే శపెట్టిన బడ్జెట్ లో రాష్ట్రంలోని ప్రజలందరికీ ఇంటింటికి ఇందిరమ్మ ఐదు లక్షల రూపాయల భీమా సౌకర్యాన్ని కల్పించడం పట్ల ప్రజల్లో ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం అవుతుందని చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన చండూరులో మాట్లాడుతూ ఇంతటి అద్భుతమైన బడ్జెట్ తన జీవిత కాలంలో ఎప్పుడూ చూడలేదని, పేద ప్రజల పక్షాన నిలవడం ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని, అందుకే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా అవసరాలను గుర్తించి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ ప్రజల మన్ననలు అందుకుంటుందని, అదేవిధంగా ఇంటింటికి ఇంది మ్మ ఐదు లక్షల బీమా సౌకర్యం ప్రతి ఒక్క కుటుంబానికి వర్తింపజే యడం తెలంగాణ రాష్ట్రం మినహా మరే రాష్ట్రంలో సాధ్యమయ్యే పని కాదని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. జూన్ 2 నుండి ఇంటింటికి ఇందిరమ్మ ఐదు లక్షల బీమా సౌకర్యం ప్రారంభం అవుతుండడంతో కుటుంబంలో ఏ ఒక్కరు సహజ మరణం పొందిన ఆ కుటుంబానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయల ఇందిరమ్మ బీమా పథకం అసరాగా నిలిచి భీమా మొత్తాన్ని అందజేస్తుందన్నిరు. అదేవిధంగా ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారం అందించడానికి బడ్జెట్లో నిధుల కేటా యింపు జరిగిందని, మూడు లపాటు పాలు, మరో మూడు రోజుల పాటు రాగిజావను విద్యార్థులకు అందించి రక్తహీనత నుండి విద్యార్థులను ఆదుకుంటుందన్నారు. ఇప్పు టివరకు పభుత్వ పాఠశా లలో చదువుకునే విద్యార్థు ఇకపై లకు మధ్యాహ్న భోజనం అందజేస్తుండగా ఇంటర్మీడియట్ విద్యార్థు లకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని వర్తింప చేయడానికి బడ్జెట్లో నిధుల కేటాయింపు జరిగిందని, రాష్ట్రంలోని మరో రెండు లక్షల మందికి కొత్తగా ఆసరా పెన్షన్లు అందించడానికి బడ్జెట్లో టాయింపులు జరపడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి అనంత చంద్రశేఖర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి బడ్జెట్లో 50 వేల 717 కోట్లు కేటాయింపులు జరిపి ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం పెంచుకున్న నమ్మకాన్ని స్పష్టం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే పేద ప్రజలకు మేలు చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. ద్వాక్రా మహిళా సంఘాలకు 2000 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందజేసి వారి జీవితాలలో వెలుగు నింపడానికి ప్రభుత్వం ముందడుగు వేయడం



హర్షించదగ్గ విషయం అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం ప్రజల కోసం ఏర్పడిన ప్రభుత్వం ప్రజా పాలన నడుస్తుంది అని తెలిపారు. మన మునుగోడు అభివృద్ధి ప్రదాత పేదల పెన్నిధి శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు నియోజక వర్గంలో ఏ ఆపద వచ్చిన నేను ఉన్నానంటూ ఆపన్న హస్తం అందిస్తూ ఆరోగ్య పరంగా కంటి వైద్య శిబిరాలు ఆరోగ్య సమస్యలు వస్తే ఆడుకుంటూ పేదలకు దేవుడైతున్నాడు విధంగా మునుగోడు నియోజకవర్గంలో 2 మున్సిపాలిటిలు ఉంటే జనరల్ స్థానాల్లో బిసి లకు ఛైర్మెన్ పదవులు ఇచ్చి బిసి పక్షపాతిగా నిలిచిపోతున్నాడు ఏది ఏమైనప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో మునుగోడు ఒక ప్రత్యేక స్థానం సంపాదించింది అని తెలియజేశారు.

## 108 అంబులెన్స్‌లో సురక్షిత సాధారణ ప్రసవం

తెలంగాణ పత్రిక, పినపాక ప్రతినిధి, మార్చి 22.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన గర్భిణీ కారం జయశ్రీకి అకస్మాత్తుగా పురిటి నొప్పులు ప్రారంభమయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను జానం పేట ఆరోగ్యయ కేంద్రానికి తీసుకవెళ్లి 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు.అంబులెన్స్ సిబ్బంది జయశ్రీకి ప్రాథమిక వైద్యం అందిస్తూ మణుగూరు వైపు తరలిస్తుండగా, సీతారామపురం గ్రామం సమీపానికి చేరుకునేలోపే అంబులెన్స్‌లోనే సాధారణ ప్రసవం నిర్వహించారు.తల్లీబిడ్డలు క్షేమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ, అంబులెన్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## హనుమాన్ స్వాములకు అన్నదానం చేసిన మాజీ ప్రభుత్వ విప్ దంపతులు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 22,(తెలంగాణ పత్రిక)



మాజీ ప్రభుత్వ విప్, మాజీ చెన్నూర్ శాసనసభ్యులు నల్లాల ఓదెలు,మాజీ జెడ్పి ఛైర్పర్సన్ భాగ్యలక్ష్మి దంపతులు ఆదివారం మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని స్థానిక పంచముఖి హనుమాన్ దేవాలయంలో హనుమాన్ మాలధారణ స్వాములకు అన్నదాన (బిక్ష) కార్యక్రమం చేపట్టారు. ఈ విశిష్టమైన సేవకి నల్లాల ఓదెలు దంపతులకు ఆలయ కమిటి సభ్యులు శాలువాతో సత్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు మాట్లాడుతూ స్వామివారి కృపాకటాక్షాలతో ఆరోగ్యంగా ఉన్నన్ని రోజులు ఇలాంటి సేవలు కొనసాగుతుంటాయని తెలిపారు. హనుమాన్ మాలధారణ స్వాములు ఎంతో పవిత్రంగా, భక్తి శ్రద్దలతో, నియమ నిష్ఠలతో దీక్ష లో ఉంటారని తెలిపారు.అందరిపై ఆ హనుమాన్ ఆశీస్సులు ఉండాలని కోరారు.

## బీసీలకు న్యాయం చేయని తెలంగాణ బడ్జెట్ పోలిశెట్టి సత్తిబాబు



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 22.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ నందిగల టిఆర్ఎస్ మండల కార్యాలయంలో పార్టీ నాయకుల సమావేశం జరిగింది. ఇటీవల తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ బీసీలకు జనాభా ప్రాతిపదికన కేటాయింపులు జరపకపోగా, గత బడ్జెట్లో కేటాయించిన నిధులను కూడా పూర్తిస్థాయిలో వినియోగించుకోకుండా పాలకులు తమ నిర్లక్ష్యాన్ని చూపారని టిఆర్ఎస్ పార్టీ పినపాక మండల ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు అన్నారు. నిధులను పెంచడమే కాకుండా గత హామీలను కూడా అమలు చేయాలని, బీసీల అభివృద్ధి అని హామీలను ఇవ్వటమే తప్ప ఆచరణలో పాటించడం లేదని, ముఖ్యంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా ప్రభుత్వ పాలకులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొండేరు.రాము పోలిశెట్టి. సత్తిబాబు, జాంగిర్ బూర.రమేష్, మనోజ్ పాల్గొన్నారు.

## సకాలంలో ఓ పాజిటివ్ రక్తాన్ని అందజేసిన ఏఐవైఎఫ్ జిల్లా సెక్రెటరీ ముదాం ప్రవీణ్

-సయ్యద్ అబ్దుల్ కి సకాలంలో రక్తం అందజేత

కామారెడ్డి, మార్చి 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ వైద్యశాలలో సయ్యద్ అబ్దుల్ (30) రక్తహీనతతో బాధపడుతుండడంతో వారికి కావలసిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో ఆలిండియా యూత్ ఫెడరేషన్,సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ ముదాం ప్రవీణ్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సయ్యద్ అబ్దుల్ కి శరీరంలో రక్తం మూడు శాతానికి పడిపోవడంతో వెంటనే స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని అన్నారు,రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో రక్తదానానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాత ముదాం ప్రవీణ్‌కు అభినందనలు తెలియజేశారు.

## చేనేత రిలే నిరాహార దీక్షల పోస్టర్, కరపత్రం విడుదల




చండూరు తెలంగాణ పత్రిక మార్చి 22

ఈనెల 25 తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద జరిగే రిలే నిరాహార దీక్షలో పాల్గొని,జయప్రదం చేయవలసిందిగా తెలంగాణ చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ గంజి మురళి గారు చేనేత కార్మికులను కోరారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ మరియు కరపత్రాలను శనివారం రోజున చండూరులో ఆయన విడుదల చేశారు. చండూరు చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ రాపోలు వెంకటేశం గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కర్నాటి వెంకటేశం చండూరు చేనేత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు తిరందాసు శ్రీనివాసులు, చెరిపెల్లి రమేష్, గంజి అనిల్, వనం నిఖిల్, శిరందాసు వెంకన్న, సంతోష్, తిరందాసు శ్రీ కాంత్, చెరిపెల్లి నాగేంద్ర,రావిరాల మారుతి, మరియు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి చేసుకుందాం

-పుట్టి పెరిగిన నా ఊరును ఎప్పుడు మర్చిపోను

-రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 22

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ రంజాన్ పర్వదినానికి స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా వారిని గ్రామ ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి కలసి ఇటీవల పెద్దమ్మ స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ స్టాప్ ఏర్పాటు చేయాలని తెలుపగా తక్షణమే స్పందించి స్టాప్ ఏర్పాటుకు కృషి చేసినందుకు తోటి వార్డు సభ్యులతో కలిసి శాలువాతో సన్మానించారు అనంతరం గ్రామంలోని మొత్తం 16 వార్డుల అభివృద్ధికి ఒక్కో వార్డుకు 10 లక్షల రూపాయల నిధులు అందించేలా చూడాలని వార్డు సభ్యులు వినతి పత్రం అందించారు అజ్మతుల్లా హుస్సేన్ మాట్లాడుతూ రాజకీయాలకు పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి ఐక్యమత్యంగా ఉండాలని గ్రామంలో ఏ అభివృద్ధి కార్యక్రమాలు అయినా నాదృష్టికి తీసుకురావాలని... పుట్టిన ఊరును పెరిగిన గ్రామాన్ని ఎన్నటికీ మర్చిపోనని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని మధ్య వర్తిత్వానికి తావు లేకుండా మీకు ఏ పని ఉన్న నాకు నేరుగా సమస్యను తెలియజేయాలని అవసరమైతే హైదరాబాద్ లోని తన ఆఫీసుకు వచ్చి మీ పనులు చేసుకోవచ్చని తెలిపారు వార్డు సభ్యులు గ్రామంలోనీ పాలిటెక్నిక్ కళాశాల, 50 పడకల ఆసుపత్రి పీజీలో కొత్త కోర్సులు చేర్చుట రోడ్డు వెడల్పు కార్యక్రమం గంభీరావుపేట లింగన్నపేట మధ్య గల బ్రిడ్జి, మినీ స్టేడియం పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రెడ్డిమల్ల రాజనర్సు, పిట్ల శ్రీమతి, చిలుక ప్రశాంత్, ఎగదండి అర్జున్ , గొల్ల సుశాంతిక, అక్క పెల్లి శిరీష,వీరబోయిన శ్రావణి, నాయకులు అక్కపల్లి బాలయ్య, హమీర్, తదితరులు పాల్గొన్నారు

## దక్షిణ కాశీ హుండీ లెక్కింపు



భిక్కనూరు మార్చి 22 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలో గల పుణ్యక్షేత్రం శ్రీ సిద్ధరామేశ్వర స్వామి స్వయం భులింగ మహాక్షేత్రం దేవాలయంలో తేది:24:03:2026 మంగళ వారం రోజు ఉదయం11: 00 గంటలకు దేవాలయం ఉండి లెక్కింపు జరుగు తుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి.పి శ్రీధర్ ఈ సందర్భంగా తెలిపారు, గ్రామంలో భక్తులు సమయ పాలన పాటించి దేవాలయం కు వచ్చి లెక్కించాల్సిందిగా కోరారు, ఈ క్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

# చింతామణి పల్లెలో ఇరువురి పిల్లలపైకుక్కల దాడి

కామారెడ్డి ,మార్చి 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం చింతమానేపల్లి గ్రామంలో ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. పరిస్థితి విషమించడంతో వారిని హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం చింతమానేపల్లి గ్రామంలో ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. పరిస్థితి విషమించడంతో వారిని హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. దోమకొండ మండలం చింతమానేపల్లి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఐదేళ్ల హర్షిని, 16 నెలల జాహ్నవి అనే ఇద్దరు చిన్నారులు గ్రామంలో ఆడుకుంటుండగా, అకస్మాత్తుగా దాడి చేసిన వీధి కుక్కలు వారిని కరిచాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన చిన్నారులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అయితే, వారి గాయాలు తీవ్రంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించారు. ఈ సంఘటనతో చింతమానేపల్లి గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. వీధి కుక్కల బెడద అధికమైందని, వాటి నివారణకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. చిన్నారులకు నిలోఫర్ ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు.



# బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు అన్యాయం

-జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులు దగ్ధం

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 22,(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు కేటాయించిన బడ్జెట్ కేటాయింపులో బీసీలకు అన్యాయం చేశారని మంచిర్యాల పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తాలో ఆదివారం బడ్జెట్ ప్రతులను జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి తీరా అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాలు అవుతున్న బీసీల పై కక్ష్య పూరీతంగా వ్యవహారిస్తున్నారని ఆరోపించారు. బీసీ ల జనాభా ప్రతిపాదికన బడ్జెట్ కేటాయించకపోవడం అంటే ఇది బీసీలపై వివక్షగా భావిస్తున్నామని అన్నారు. బడ్జెట్ సమావేశాల కంటే ముందే బీసీలకు 50 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేసినప్పటికీ మా డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టడం బాధాకరమన్నారు. మొదటి బడ్జెట్ సమావేశాల్లో 20 వేల కోట్ల బడ్జెట్ కేటాయించవలసిన స్థానంలో తొమ్మిది వేల కోట్లు, రెండవ బడ్జెట్ సమావేశాల్లో 11 వేల కోట్లు, మరి మొన్నటి సమావేశంలో 12,511 కోట్లు మాత్రమే 56 శాతం బీసీ జనాభా ఉంటే బీసీలకు కేటాయించింది నామమాత్రమే నని పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న బీసీలకు బిస్కెట్లకు కూడా సరిపోవని, బీసీల ఆర్థిక అభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ పై పునర్ సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ అంశాన్ని బీసీ సమాజం దృష్టికి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీని బీసీ సమాజం ముందు ఎండగట్టి దోషిగా నిలబెడతమనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేముల అశోక్, రామగిరి రాజన్న చారి, మహిళా నాయకురాలు పేరం అలేఖ్య, కొట్టే నటేశ్వర్, మంచెర్ల సదానందం, చంద్రగిరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



# కొండెక్కిన కోడి ధరలు పడిపోయిన కోడిగుడ్ల ధరలు!

కామారెడ్డి, మార్చి 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పశ్చిమ ఆసియా దేశాల్లో జరుగుతున్న యుద్ధం నేపథ్యానికి తోడు వరుస పండుగలు, పెళ్లిళ్ల సీజన్, రంజాన్ మాసం కావడంతో చికెన్ ధరలకు రెక్కలు వచ్చాయి. ఇదే అదనుగా భావించిన కొంతమంది చికెన్ సెంటర్ల నిర్వాహకులు పేపర్ రేటుకు మించి చికెన్ విక్రయిస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన వినియోగదారులకు కోళ్లు అందుబాటులో లభించడం లేదని, అందుకే ధరలు పెరిగాయని చెబుతున్నారు. దీంతో రోజురోజుకు చికెన్ ధరలు పెరుగుతూ చికెన్ ప్రియులకు పట్టపగలే ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. కాగా కోడిగుడ్ల ధరలు మాత్రం సగానికి పైగా పడిపోయాయి. మొన్నటి వరకు పది రూపాయల వరకు ధర పలికిన కోడిగుడ్డు నేడు సగం ధర అంటే ఐదు రూపాయల వరకు పడిపోయింది. ప్రస్తుతం మార్కెట్లో కిలో చికెన్ ధర రూ.340 పలుకుతుంది. స్కిన్ లెస్ చికెన్ ధర 360 ఉండగా బోన్లెస్ చికెన్ 800 రూపాయలు, లైవ్ కోడి 210 నుంచి 220 రూపాయల వరకు ధర పలుకుతోంది. దీంతో ఇటు చికెన్ ప్రియులతో పాటు చిన్న చిన్న శుభకార్యాలు చేసుకునే వారు ఆందోళనకు గురవుతున్నారు. ఎండాకాలం మొదలు కావడంతో కోడి మాంసం ధరలు కొంత తగ్గుముఖం పడతాయి. కానీ ప్రస్తుత పరిస్థితి భిన్నంగా ఉందని చికెన్ వ్యాపారులతో పాటు వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు. ఎండాకాలం కావడంతో ప్రస్తుతం రాష్ట్రంలో కోళ్ల ఉత్పత్తి తగ్గిపోయింది. స్థానికంగా ఉండే కోళ్ల ఫారాల్లో కోళ్లు లేకపోవడంతో ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుండి కోళ్లను దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది. అందువలన చికెన్ ధరలు పెరిగాయని చికెన్ వ్యాపారులు చెప్తున్నారు.



# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

-లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

దేవరుప్పుల, మార్చ్ 22 (తెలంగాణ పత్రిక):

పేద ప్రజలకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఆదివారం దేవరుప్పుల మండలానికి చెందిన 44 మంది లబ్ధిదారులకు రూ.17,30,500 విలువైన ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె పాలకుర్తి మండల క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేదల పక్షాన నిలిచే ప్రభుత్వమే నిజమైన ప్రజాస్వామ్య ప్రభుత్వమని, ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. సీఎం శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం అందిస్తున్నదని స్పష్టం చేశారు. గతంలో ప్రజలు ఎదుర్కొన్న అన్యాయాలు, వివక్షలు ఇక లేవని, ప్రస్తుతం పారదర్శకంగా, న్యాయంగా సహాయం అందుతున్నదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల కష్టసమయంలో వెంటనే స్పందించి ఆర్థికంగా ఆదుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకత అని తెలిపారు. కార్యక్రమంలో దేవరుప్పుల మండల బీసీ సెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు భూక్య సజ్జన్, మండల నాయకులు బోనగిరి యాకన్న, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

-డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య.

రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 22 తెలంగాణ పత్రిక.

అత్త పూర్ సర్కిల్-20లో "స్వచ్ఛ సండే" కార్యక్రమం - ప్రజల భాగస్వామ్యం కార్యక్రమం నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, జీహెచ్ఎంసీ అత్త పూర్ సర్కిల్-20 పరిధిలో ఆదివారం "స్వచ్ఛ సండే -- సరస్సు శుభ్రత కార్యక్రమం"ను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సరస్సుల పరిసర ప్రాంతాలను శుభ్రపరిచే పనులు చేపట్టి, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, శానిటేషన్ సిబ్బంది, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొని పరిశుభ్రతపై బాధ్యతను చాటిచెప్పారు. సాయి బాబా నగర్‌లోని మార్సాబాయి కుంట సరస్సు నుండి కాటేదాన్ మెయిన్ రోడ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి, ఆరోగ్యకరమైన జీవనానికి పరిశుభ్రమైన పరిసరాలు అవసరమని ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా అత్త పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, SAT (శానిటేషన్ ఆటో టిప్పర్) వాహనాలకు అప్పగించాలని సూచించారు. గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ (GVPs) నిర్మూలనకు ప్రజల సహకారం అత్యంత అవసరమని ఆయన తెలిపారు. అట్టాపూర్ సర్కిల్ పరిధిలోని 9 చెరువుల్లో కుడు శుభ్రత పనులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఈఈ తిరుపతి, ఏఈఈ ఆశిష్, శానిటేషన్ సిబ్బంది, ఎంటమాలజీ విభాగం సిబ్బంది, ఆర్పీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు జీహెచ్ఎంసీ కట్టుబాటును పునరుద్ఘాటిస్తూ, ప్రజలందరూ స్వచ్ఛతను అలవాటు చేసుకుని నగరాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



### ఈరోజు ఎమ్మెల్యే తనయుడు యువ నాయకుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి జన్మదినసందర్భంగా

# చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)

మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే కి మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు..నూతన చలివేంద్రం ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.చలివేంద్రంలో కూల్ వాటర్ ను ఎమ్మెల్యే తాగడం జరిగినది ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రజలకు నీళ్లను అందజేయడం జరిగినది...ఎమ్మెల్యే మాట్లాడుతూ...నా కుమారుడు సాయి సాకేత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఎలాంటివి వృధా ఖర్చులు పెట్టకుండా ప్రస్తుతం వేసవికాలం సందర్భంగా ప్రజలకు ఉపయోగకరమైన చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరు మా జన్మదిన సందర్భంగా వృధా ఖర్చులు చేయకుండా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను చేయాలి. పేద ప్రజలకు



ఉపయోగకరమైన కార్యక్రమాలను చేయడం వల్ల లక్షలు ఖర్చుపెట్టిన రాని సంపూర్తి ఆనందం ఒక పేద ప్రజలకు ఉపయోగకరమైన విద్యార్థులకు ఉపయోగకరమైన కార్యక్రమాలు చేయడం వల్ల చాలా ఆనందంగా ఉంటుంది అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు కూడా తమ పుట్టినరోజులు వివిధ శుభకార్యాలకు వృధా ఖర్చులు చేయకుండా ఆర్భాటాలు చేయకుండా పేద ప్రజలకు పేద విద్యార్థులకు ఉపయోగకరమైన సేవా కార్యక్రమాలు చేయాలి పేద ప్రజలకు చేయూతను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి,వేణుగోపాల్ ,మాజీPASC చైర్మన్ తిమ్మారెడ్డి, మున్సిపల్ వైస్



చైర్మన్ శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ బాబర్, మున్సిపల్ కౌన్సిలర్స్ నాగులు యాదవ్, చంద్రశేఖర్ వీ.ఖ సత్యం, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ కౌన్సిలర్స్ మురళి నరహరి శ్రీనివాసులు, శీను ముదిరాజ్, మహేష్,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ సతీష్, రిటైర్డ్ హెడ్మాస్టర్ కృష్ణయ్య సార్, నాయకులు వంట భాస్కర్ సుదర్శన్, ప్రవీణ్, లక్ష్మన్న, రిజ్వాన్, మోసిన్, కురుమన్న, వెంకటేశ్వర్ రెడ్డి , సంఘాల నరసింహులు, రాముడు, నర్సింహాలు యాదవ్, కుమార్, హనుమంతయ్య, షాషా, సూర్య ప్రకాష్ చిరు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

-మంత్రి సీతక్క

మార్చి 22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు మండలం ఇంచర్ల గట్టమ్మ వద్ద పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రామప్ప ప్రాంత సుస్థిర పర్యాటక సర్క్యూట్ లో భాగంగా నిర్మిస్తున్న టూరిజం విలేజ్ నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ



సీతక్క టూరిజం విలేజ్ నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా నాణ్యత ప్రమాణాల విషయంలో నిరంతరం అధికారులు తనిఖీ చేస్తూ పర్యవేక్షించాలని



సంబంధిత అధికారులను ఆదేశించారు.అభివృద్ధి నిర్మాణ పనులలో గుత్తేదారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, ఇంచర్ల సర్పంచ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి-అడవుల సంరక్షణ అందరి బాధ్యత

-మంత్రి సీతక్క.

మార్చి 22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

అడవుల సంరక్షణతోనే సుస్థిర భవిష్యత్తుకు బలమైన పునాది లభిస్తుందని,స్వచ్ఛమైన ప్రాణవాయువుకు అడవులే మూలాధారంగా ఉంటాయని,ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలను నాటాలని,అడవుల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం గోవిందరావు పేట మండలం పస్రా అటవీ శాఖ కార్యాలయంలో ప్రపంచ అటవీ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన అడవుల సంరక్షణ - ఆవశ్యకత అవగాహన ర్యాలీ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ స్వచ్ఛమైన ప్రాణవాయువుకు అడవులే మూలాధారమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలను నాటాలని అడవుల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధిక అటవీ విస్తీర్ణం కలిగిన జిల్లాగా ములుగు జిల్లా ప్రథమ స్థానంలో ఉందని స్పష్టం చేశారు.పంటలు సమృద్ధిగా పండాలన్న రైతులకు సరిపడా వర్షపాతం నమోదు కావాలన్నా అడవులే కీలక పాత్ర పోషిస్తాయని అడవులు అంతరించిపోతే మానవ మనుగడ సైతం అంతరించిపోతుందని తెలిపారు. చతిస్గడ్ ప్రాంతంలో ఇప్ప చెట్లను దైవంగా భావిస్తూ వాటిని అక్కడి ప్రజలు సంరక్షించుకుంటారని అన్నారు. అడవుల ద్వారా గిరిజనులకు గిరిజనేతరులకు అనేక లాభాలు ఉంటాయని స్థానిక గిరిజనులు సైతం అటవీ ఉపాధి పొందుతున్నారని అన్నారు.అడవిని సంరక్షించడంలో అటవీ శాఖ అధికారులకు స్థానిక ప్రజలు యువకులు సహాయ సహకారాలు అందించినప్పుడు పూర్తిస్థాయిలో అడవుల రక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. కొంతమంది స్వలాభం కోసం వేసవి కాలంలో అడవులకు నిప్పు పెట్టడం వల్ల మొక్కలు, ఔషధ గుణాలున్న చెట్లు కాలిపోతున్నాయని, వన్యప్రాణులను వేటాడడం, చెట్లను నరకడం వంటి



కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ములుగు జిల్లా ప్రకృతి రమణీయమైన జిల్లాగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుందని ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రాంతాలు దట్టమైన అటవీ ప్రాంతాలలో ఉండటంతో అనేకమంది పర్యాటకులు ములుగు జిల్లా అందాలను తిలకించడానికి వస్తున్నారని తెలిపారు.అటవీ దినోత్సవం వేడుకలకే పరిమితం కాకూడదని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు, రోడ్డు పక్కన, చెరువు గట్ల వెంట మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మంత్రి కోరారు. ములుగు జిల్లాను అటవీ సంరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక అడవి శాతం కలిగిన జిల్లాగా ములుగు జిల్లా ప్రథమ స్థానంలో ఉందని స్పష్టం చేశారు.స్వచ్ఛమైన ప్రకృతి రమణీయమైన వాతావరణం ములుగు ప్రాంతంలో కలిగి ఉంటుందని అన్నారు. అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువు అందించాలంటే అడవులే కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.అడవుల విస్తీర్ణం పెంచడం ద్వారా గ్లోబల్ వార్మింగ్ లాంటి సమస్యలను అరికట్టవచ్చని అన్నారు. అనంతరం జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ మాట్లాడుతూ ములుగు ప్రాంతం అధిక అటవీ విస్తీర్ణం కలిగి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. అడవుల సంరక్షణ ప్రథమ కర్తవ్యం గా అటవీ సిబ్బంది విధులు నిర్వర్తించాలని సూచించారు. ఉద్దేశపూర్వకంగా అడవులకు ముప్పు వాటిల్లే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. వైల్డ్ లైఫ్ అభయారణ్యంలో బ్లాక్బెర్రీ ఐలాండ్, తాడ్వాయి హాట్స్, జంగిల్ సఫారీ, బంధాల



వ్యూ పాయింట్ వంటి పర్యాటక ప్రాంతాలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. అనంతరం అడవుల సంరక్షణ - ఆవశ్యకత అవగాహన ర్యాలీ కార్యక్రమంలో మంత్రి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి పాల్గొన్నారు.అనంతరం పసర గ్రామంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో 35 లక్షల రూపాయల నిధులతో రాజీవ్ కాలనీ కి అంతర్గత సిసి రోడ్ నిర్మాణ పనులకు మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ అంతర్గత సిసి రోడ్డు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కనే వారని వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం గ్రామాలలో అంతర్గత సిసి రోడ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత పంపిణీ కార్యక్రమం ప్రారంభం అవుతుందని అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని ప్రతి ఒక్క మహిళ మహిళా సంఘంలో సభ్యురాలుగా ఉండాలని దీనిద్వారా అనేక లాభాలు సమకూరుయని, త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, శిక్షణ ఐ ఎఫ్ ఎస్ ప్రధమేష్ కేశవ్, తాడ్వాయి ఎఫ్ డి ఓ వజ్రారెడ్డి, ఏటూర్ నాగారం ఎఫ్ డి ఓ రమేష్, పసర సర్పంచ్ సుమలత, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, అటవీ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు ఆవు మృతి



దేవరుప్పుల, మార్చి 22 (తెలంగాణ పత్రిక):

మండలంలోని రామరాజు పల్లి లో శనివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన అకాల వర్షం కురిసింది. గ్రామానికి చెందిన ఉప్పునూతుల నాగరాజు అనే రైతు కు చెందిన ఆవుపై పిడుగు పడడంతో మృత్యువాత పడింది. ఈ సందర్భంగా రైతు నాగరాజు మాట్లాడుతూ పిడుగు పడి ఆవు మృతి చెందడంతో సుమారు రూ. 80 వేల మేర నష్టపోయినట్టు తెలిపాడు. ఆర్థిక సాయం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# గొర్రెలు చనిపోయిన రైతులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలి

-ఏబీవైఎం మండల అధ్యక్షులు నీలారపు వేణు యాదవ్

దేవరుప్పుల, మార్చి 22 తెలంగాణ పత్రిక):



మండల కేంద్రమైన దేవరుప్పులోని గొర్రెలు చనిపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందించాలని అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షులు నీలారపు వేణు యాదవ్ కోరారు. ఆదివారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ రాసాల చంద్రయ్య గొర్రెల మందపై ఇటీవల పిచ్చి కుక్కలు దాడి చేయగా కొన్ని గొర్రెలు మరణించి, మరికొన్ని గొర్రెలు తీవ్రంగా గాయపడడంతో ఆయన తీవ్రంగా నష్టపోయాడన్నారు. నష్టపోయిన రైతు చంద్రయ్య కు వెంటనే ప్రభుత్వం తక్షణ సాయం అందించాలన్నారు. మండల కేంద్రంలో విపరీతంగా పిచ్చి కుక్కలు ఉన్నాయని, వాటి బెడద తీవ్రంగా ఉందని ఆయన తెలిపారు. రెండు రోజుల వ్యవధిలోనే రెండుసార్లు గొర్రెల మందపై దాడులు జరగడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. గ్రామానికి చెందిన రైతు రాసాల చంద్రయ్య గొర్రెల మందపై పిచ్చికుక్కలు శుక్రవారం రాత్రి దాడి చేశాయని, ఈ ఘటనలో 9 గొర్రెలు తీవ్రంగా గాయపడగా, మరో రెండు ప్రాణాలు కోల్పోయాయన్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన తోటకూరి చిన్న చంద్రయ్య, రాసాల బిక్షపతి లకు చెందిన గొర్రెల మందపై కూడా రెండు రోజుల క్రితం పిచ్చికుక్కలు దాడి చేశాయన్నారు. అట్టి ఘటనలో కూడా నాలుగు గొర్రెలు మృతిచెందగా 25 గొర్రెలు గాయపడ్డాయన్నారు. పదుల సంఖ్యలో గొర్రెలు ప్రాణాలు కోల్పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. సుమారు మూడు లక్షల విలువగల గొర్రెలు మృతి చెందడంతో ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని అధికారులను ప్రజాప్రతినిధులను ఆయన డిమాండ్ చేశారు.

# ఎకో పార్కు వద్ద భారీగా ట్రాఫిక్ జామ్



రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 21 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని కొత్వాల్ గూడ వద్ద నూతనంగా అందుబాటులోకి వచ్చిన ఏకో పార్కు వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. శనివారం నాడు రంజాన్ హాలిడే కావడంతో ఏకో పార్క్ సందర్శకులు భారీ ఎత్తున తరలి రావడంతో అటువైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. హిమాయత్ సాగర్ చెరువు కట్ట పైనుంచి రోడ్డు ఇబ్బందికరంగా ఉంటుంది అటువైపు వెళ్లే వాహనదారులు జాగ్రత్తగా మెల్లగా వెళ్లాల్సి వస్తుంది అలాంటిది ఏకోపార్కు ప్రారంభం అయిన తర్వాత సందర్శకుల తాకిడికి అటుగా వెళ్లే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎకో పార్కుకు వెళ్లాలి అంటే రెండు కిలోమీటర్ల దూరంలోనే వాహనాలను పార్క్ చేసి కాలినడకన పార్కుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ట్రాఫిక్ జామ్ కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని సందర్శకులకు విముక్తి కలిగించాలని సందర్భంగా ప్రజలు కోరారు. అటువైపుగా వెళ్లే వాహనదారులు కూడ ఇబ్బందులు పడకుండా నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు కు ఇరువైపులా సర్వీస్ రోడ్లను కలిగి ఉంటే ఈ ట్రాఫిక్ సమస్య తీరుతుందని అన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా విజన్



## చింత చెట్టు పైనుండి పడి కూలి మృతి


రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 21 తెలంగాణ పత్రిక .



చింత చెట్టు పై నుండి చింత పండు రాల్పుతూ ప్రమాదవశాత్తు కిందపడి కూలి మృతి చెందిన సంఘటన శనివారం నాడు శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా కోడూరు మండలం విశ్వనాధ్ పురం గ్రామానికి చెందిన పుట్ట లక్ష్మయ్య కూలీ పనులు చేస్తూ షాపూర్ గ్రామంలో నివాసం ఉంటున్నారు. షాపూర్ గ్రామానికి చెందిన రంజిత్ కుమార్ పొలంలో చింత చెట్టుకు ఉన్న చింతపండును తెంపడానికి కూలికి పిలువగా పుట్ట లక్ష్మయ్య చింత చెట్టు ఎక్కి చింతపండు రాల్పుతుండగా పైనుంచి ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాల పాలు కావడంతో శంషాబాద్ పట్టణంలోని సన్ రైజ్ హాస్పిటల్ కి తరలించారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం నాడు పుట్ట లక్ష్మయ్య మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించారు.

## ఔటర్ పై రోడ్డు ప్రమాదం

-ఒకరి మృతి,ముగ్గురుకి గాయాలు.
-లారీని ఓవర్టెక్ చేయబోయి ప్రమాదం.



రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 22, తెలంగాణ పత్రిక.

శంషాబాద్ తొండుపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు పైన ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లారీని ఓవర్ టెక్ చేయబోయి కారు లారీని ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా ముగ్గురు గాయాలపాలైన సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం నాడు చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా వాసులైన కపిలవాయి లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి వరంగల్ నుండి గచ్చిబౌలికి బయలుదేరారు శంషాబాద్ తొండు పల్లి ఔటర్ రింగ్ రోడ్ వద్ద ముందుగా వెళుతున్న లారీని ఓవర్ టేక్ చేయబోయి లారీని ఢీ కొట్టడంతో డ్రైవర్ పక్కనే కూర్చున్న లక్ష్మీనారాయణ తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో వెనకాల కూర్చున్న శ్రీదేవి సంయుక్త,హరి కుమారి కి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం జూబ్లీహిల్స్ లోని అపోలో హాస్పిటల్ కు తరలించారు. కారును అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్ రాజేష్ పైన తగు చర్యలు తీసుకోవాలని కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్

-జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రాధన కార్యదర్శి పాలది బాలరాజ్



చారకొండ మార్చి 22 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోగానో తోడ్పాటునందిస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రాధన కార్యదర్శి పాలది బాలరాజ్ అన్నారు. చారకొండ మండలం జూపల్లి గ్రామానికి చెందిన వరికుప్పల నరసింహ కు 60,000, మరియు నాయిని అలివేలుకు 30,000, ఎండి జాంగిర్ 47,000, జమ్ముల తిరుపతయ్య 20,000 రూపాయాలు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డ సహకారం తో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం రోజున పాలది బాలరాజ్ అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ లింగం యాదవ్, వార్డు సభ్యులు అనిత గిరి వర్ధన్ యాదవ్,శివ, పరశురాములు యాదవ్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు...

## భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా పీజేఆర్ స్టేడియంలో ఘనంగా రక్తదాన శిబిరం

-బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ పాల్గొనడం విశేషం

శేరిలింగంపల్లి , మార్చి 22, (తెలంగాణ పత్రిక)





శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్టీఫెన్ మరియు వారి సన్నిహితుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో పలువురు యువకులు, సేవాభావంతో ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, దేశం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుడు భగత్ సింగ్ వర్ధంతిని ఈ విధంగా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం గర్వకారణమని అన్నారు. భగత్ సింగ్ చేసిన త్యాగాల వల్లే మనం ఈరోజు స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రధాని నరేంద్ర మోదీ గారికి, తమలాంటి నాయకులకు స్ఫూర్తిదాయకమని చెప్పారు. భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అలాగే రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ, ప్రతి సంవత్సరం కనీసం ఒకటి రెండు సార్లు రక్తదానం చేయాలని సూచించారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అర్జున్, స్టీఫెన్, ప్రభాకర్, శివ, బంటి మరియు ఇతర కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు..

## హోలియా దాసరి ముద్దు బిడ్డ పసుల మల్లేష్

-ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పల నర్సింహా
-రంగారెడ్డి హోలియదాసరి సంఘం అధ్యక్షుడు బొల్లు రఘు

అమనగల్లు మార్చి 22 తెలంగాణ పత్రిక



ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు జినుకుంట్ల భాస్కర్ అధ్యక్షణ మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. గత సంవత్సరం డిసెంబర్ 14-2025న జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జంగారెడ్డి పల్లి అనే గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్ కేటాయించడం జరిగింది. అదే గ్రామానికి చెందిన హోలియా దాసరి పసుల మల్లేష్ తండ్రి వెంకట్ రాములు (హోలియాదాసరి ) గెలుపొందడం జరిగింది. ఆ తరువాత అదే గ్రామానికి చెందిన కొంతమంది పశువుల మల్లేష్ హోలీయ దాసరి (ఎస్సీ ) కులానికి సంబంధించిన వ్యక్తి కాదని, అతడు దాసరి (బిసి) కులానికి సంబందించిన వ్యక్తి అని ఆరోపణలు చేస్తూ, వ్యక్తి గతమైన గౌరవానికి భంగం కల్పిస్తూ, మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని, తనకు మద్దతుగా నిలిచిన వ్యక్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యకం చేశాడు. ఈ సమావేశం లో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుల నర్సింహా మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన సర్పంచిని మానసిక ఒత్తిడికి గురి చేయకుండా , మల్లేష్ కులం పట్ల ఏవైనా అనుమానాలు ఉంటే తగిన సాక్షాధారాలతో అధికారులను సంప్రదించాలని, లేదా కోర్టు ద్వారా సమస్య పరిష్కరించుకోవాలని అంతవరకు గ్రామంలో ఉన్న మంచి వాతావరణాన్ని కలుషితం చేసి, శాంతి భద్రతల సమస్య సృష్టించొద్దని సూచన చేశారు. పసుల మల్లేష్ కూడా అంటరానితనం, కులం వివక్ష ఎదురకున్న వాడేనాని, మేము గ్రామం లో పర్యటన చేసినప్పుడు అతడు హోలీయా దాసరి కులానికి సంబందించిన వ్యక్తి అని తెలిపారన్నారు. తను కూడా అంటరాని తనం, కులం వివక్ష ఎదురుకున్నాడని తెలిసిందన్నారు. అటువంటి వ్యక్తి మీద నిరాదాహరమైన ఆరోపణలు చెయ్యడం మంచిది కాదని అభిప్రాయ పడ్డాడు. దళితులు అనేక సమష్యలు ఎదురుకుంటున్నారు వాటి మీద అందరు సమిష్టిగా పోరాడి దళితుల సమస్యల పరిష్కారం అయ్యేందుకు కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు. హోలీయ దాసరి సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొల్లు రఘు అధ్యక్షులు మాట్లాడుతూ పశు ల మల్లేష్ అనే వ్యక్తి హోలీయ దాసరి కులానికి సంబంధించిన వ్యక్తి అని తెలిపారు. ఇందులో ఎటువంటి అనుమానాలు, అపోహలకు గురి కావద్దని కోరారు. మల్లేష్ ఎన్నికను వ్యతిరేకిస్తున్న వారికి వివరించారు. మల్లేష్ పాఠశాల కు వెళ్తున్న సమయంలో పెద్దవాళ్లకు ఎటువంటి విషయాల పట్ల అవగాహనా లేకున్నది, కావున వాటిని పట్టుకొని మల్లేష్ ను ఇబ్బంది పెట్టడం మంచిది కాదని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి వినోద్, తలకొండ పల్లి మండల అధ్యక్షులు చెన్నం శెట్టి పవన్, కో కన్వీనర్ ఎంగి రాజు, దుబ్బ మహేష్ మాల మహానాడు జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్ పబ్బతి జంగయ్య, వార్డు నంబర్ పబ్బతి రమేష్, శేఖర్ గౌడ్, మనోహర్, మాజీ వార్డు నంబర్ పబ్బతి మల్లేష్, పబ్బతి చెన్నయ్య, హోలియా దాసరి సంఘం పెద్దలు రామచెంద్రీ , యాదగిరి, అంజయ్య,, పెద్ద యాదయ్య చిన్న యాదయ్య, మన్యం, కేశవులు, యాదయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## సమాధానం దొరకని గచ్చిబౌలి శ్రీను వ్యవహారం

-శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి సర్కిల్49లో అక్రమ కాంక్రీట్ పర్వతాల కథ!

రంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చి 22, (తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి సర్కిల్ 49, పరిధిలో అక్రమ అంతస్తుల నిర్మాణాలపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా గచ్చిబౌలి ప్రాంతంలో ఆంధ్ర శ్రీనుగా, గచ్చిబౌలి శ్రీను గా పిలవబడుతున్న వ్యక్తి పేరుతో వినిపిస్తున్న ఆరోపణలు స్థానిక ప్రజల్లో ఆగ్రహం రగిలిస్తున్నాయి. స్థానికుల వాదన ప్రకారం పట్టణ ప్రణాళిక విభాగంలో కొంతమంది అధికారుల అండదండలతో అక్రమ అంతస్తుల నిర్మాణాలు నిరభ్యంతరంగా సాగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఫిర్యాదులు చేసిన వారిపై కొందరు అధికారుల నుంచి అసహనభరిత వ్యాఖ్యలు వినిపిస్తున్నాయనే ఆరోపణలు కూడా బయటకు వస్తున్నాయి. మీ ఇంట్లో ఉండి ఏమి దోచుకోవట్లేదు కదా? అంటూ ఫిర్యాదుదారులను ప్రశ్నిస్తూ నిర్లక్ష్యంగా స్పందిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**బ్రోకర్ల వ్యవస్థపై వివాదం**

ప్రైవేట్ వ్యక్తులను మధ్యవర్తులుగా (బ్రోకర్లుగా) ఉపయోగించడం ప్రభుత్వ కార్యాలయాల్లో సహజమనే వ్యాఖ్యలు మరింత వివాదానికి దారితీస్తున్నాయి. పాలు చేర్చేవాడు మా శ్రీను కాబట్టి పంపకాలు అలాగే ఉంటాయి అన్నట్టుగా మాట్లాడినట్లు ప్రచారం జరుగుతోంది. నిర్మాణాల పరిమాణం, కాంక్రీట్ బలని బట్టి పంపకాలు కూడా ఉంటాయనే ఆరోపణలు పరిస్థితిని మరింత గంభీరంగా మార్చుతున్నాయి.

**ప్రభుత్వ పరిచయాల పేరుతో బెదిరింపులా?**

ఫిర్యాదు చేసిన వారిని నీకెందుకు బాధ? అంటూ ప్రశ్నిస్తూ, ఉన్నతస్థాయి పరిచయాలు ఉన్నాయని, సెక్రటేరియట్ స్థాయి అనుబంధాలు ఉన్నాయని చెప్పి బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అక్రమ అంతస్తులు ఆకాశమే హద్దుగా.**



గచ్చిబౌలి పరిధిలోని ఇందిరా నగర్, చిన్న అంజయ్య నగర్, కొండాపూర్ ప్రాంతంలోని, శ్రీరామ్ నగర్ (ఏ, బీ, సీ బ్లాక్‌లు), రాఘవేంద్ర కాలనీ (ఏ, బీ బ్లాక్‌లు), రాజరాజేశ్వరి కాలనీ, ఓయూ ప్రొఫెసర్ కాలనీ, డీఎల్ఎఫ్ ప్రాంతం, జే వి కాలనీ, సుదర్శన్ నగర్, కాంతివనం, ప్రేమ్ నగర్ తదితర ప్రాంతాల్లో అక్రమ అంతస్తులు వేగంగా పెరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. రామాయణంలో వినిపించే పర్వతాలు ఆకాశాన్ని తాకినట్టుగా, ఇక్కడ కాంక్రీట్ శిఖరాలు పట్టణ ప్రణాళిక నియమాలను ఎగతాళి చేస్తున్నాయనే వ్యాఖ్యలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

**పై అధికారుల గుడ్డి వైఖరా?**

సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడంలో పైస్థాయి అధికారుల నిర్లక్ష్యం ఉందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇంకా ఎన్ని కాంక్రీట్ పర్వతాలు నిర్మాణం అవుతాయి? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**స్థానికుల కీలక ప్రశ్నలు**

అక్రమ అంతస్తులపై సమగ్ర విచారణ జరుగుతుందా?
ఫిర్యాదుదారుల భద్రతకు హామీ ఉంటుందా?
సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటారా?
శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి సర్కిల్ 49, పరిధిలో పెరుగుతున్న ఈ వివాదంపై అధికార యంత్రాంగం నుంచి స్పష్టమైన సమాధానం రావాలని స్థానికులు



తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా విజన్

ఫీల్డ్ ఆఫీసర్ ముసుగులో ఫిక్స్‌డ్ రేట్ల వసూళ్లా

కోరుతున్నారు..

## శంషాబాద్ లో భక్తిశ్రద్ధలతో జరిగిన రంజాన్

-ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ నాయకులు.



రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 21 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ పట్టణంలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు సిపిఐ నాయకులు శుభాకాంక్షలు తెలిపి సమాజంలో సోదరభావం, ఐక్యత మరింత పెంపొందాలని పిలుపునిచ్చారు . మైనార్టీ సోదరులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు, శంషాబాద్ మండల కార్యదర్శి నర్ర గిరి, సిపిఐ కార్యకర్తలు ప్రవీణ్ కుమార్ గౌడ్, రాజేందర్ గౌడ్, రవి నాయక్ శంకర్, జుబేర్ మహమ్మద్ ఇంతియాజ్ ఉమర్ జాయిన్ మగబుల్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వేయికళ్ల పోచమ్మ ఆలయ నిర్మాణానికి స్థలం విరాళం ఇచ్చిన దాత అజయ్ వడియార్



తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మార్చి 22..

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని 28వ వార్డులో కట్ట పోచమ్మ(వేయి కళ్ల పోచమ్మ) ఆలయ నిర్మాణానికి పనులు ప్రారంభం అయ్యాయి. అజయ్ వడియార్ దేశాయ్ అమ్మవారికి పూజలు చేశారు. ఆయన ఆలయ నిర్మాణానికి స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. వీడీసీ అధ్యక్షుడు గంగాధర్ రావు పట్వారీ,ప్రధానకార్యదర్శి బీర్కూర్ శంకర్,కోశాధికారి గమరపేలేట శ్రీను, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, కాలనీవాసులు, పెద్దలు పాల్గొన్నారు.

## వై కే గ్రూపు నుండి సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీలో భారీగా చేరికలు

-సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ గోపన్న ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 22.
(తెలంగాణ పత్రిక ప్రతినిధి):-




మహబూబాబాద్ జిల్లా, పాకాల కొత్తగూడ మండల కేంద్రంలోని కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ అనుబంధ సంస్థ అయిన అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) లో తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయితీ మున్సిపాల్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఐఎఫ్టియు జిల్లా కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ గుగిల్ల వెంకన్న, గ్రామ పంచాయితీ కార్మికులు ఈ. శ్రీనివాస్ మండల కార్యదర్శి, పి. జాంపయ్య, వి. పాపయ్య, బి. అశోక్, ఈ. సందీఫ్, వి. కృష్ణ ప్రసాద్, జాడి వెంకటేష్ కారోబార్, కే. నాగేశ్వర రావు, టీ. ప్రవీణ్ కుమార్, గుండె శ్రీను, తదితర కార్మికులు వైకే గ్రూప్ నుండి సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీలో, రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ గోపన్న సమక్షంలో చేరారు. తధానంతరం కామ్రేడ్ గోపన్న మాట్లాడుతూ.. సామాజిక భద్రత, ఉపాధి, ఉద్యోగ భద్రతల కోసం ఐక్యంగా పోరాడాలని, 8 గంటల పని దినం పరిరక్షణకు ఉద్యమించాలని, కనీస వేతనం, సమాన పనికి సమానవేతననికై పోరాడాలని, 51 జీవో ను రద్దు చేయాలని, సీనియారిటీ కార్మికులను తొలగించకుండా విధుల్లోకి తీసుకోవాలని, మండల ఎంపిడిఓ. అధికారులను కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకుడు కామ్రేడ్ పసునూరి రాజ మల్లు, ఏఐకేఎంఎస్. జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సిద్దబోయిన జీవన్, ఏఐకేఎంఎస్. జిల్లా నాయకులు కామ్రేడ్ జిట్టబోయిన రామచంద్రు, పివైఎల్ జిల్లా నాయకుడు కామ్రేడ్ వళ్లపు సాంబరాజు, చల్లా మహేందర్, కాసార్ల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గండిపేట్ చెరువులో స్నానానికి వెళ్లిన వ్యక్తి మృతి

రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 22 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని గండిపేట చెరువులో స్నానానికి అని వెళ్లిన వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం నాడు చోటుచేసుకుంది. నర్సింగి పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం మహారాజుపేట గ్రామానికి చెందిన అంతమ్మ తన తమ్ముడు శ్రీనివాసులు కలిసి శనివారం నాడు గండిపేట చెరువులో స్నానానికి వెళ్లారు అంతమ్మ స్నానం ముగించుకొని గట్టుపైకి వచ్చాక తన తమ్ముడు శ్రీనివాసులు చెరువులోకి వెళ్లి ఎంతసేపటికి తిరిగి రాకపోవడంతో గ్రామ సర్పంచ్ తో కలిసి అధికారులకు ఫిర్యాదు చేయగా డి ఆర్ ఎఫ్ బృందం సంఘటన స్థలానికి చేరుకొని శ్రీనివాస్ మృతదేహాన్ని కుటుంబ సభ్యుల సమక్షంలో వెలికి తీశారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు.



**ప్రజలకు అధికారుల విజ్ఞప్తి.**

గండిపేట సరస్సులో స్నానం చేయడం చేపలు పట్టడం వంటి కార్య కళా పాలు చేయవద్దని ప్రజలకు అధికారులు విజ్ఞప్తి చేశారు. చెరువులో నీటి లోతు ఎక్కువగా ఉండి ప్రమాదకరంగా ఉంటుందని ముఖ్యంగా ఈ వేసవి కాలంలో నీటి పరిస్థితులు చాలా ప్రమాదకరంగా ఉండే అవకాశం ఉందని అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# జాతి జనగణలో బీసీ కుల గణన చేపట్టాలి అని ఢిల్లీ కి బయలుదేరిన బిసి లు

-సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో జెండా ఊపి ప్రారంభించిన బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్
-కుక్కలను,పులులను లెక్కిస్తారు గానీ బీసీలను లెక్కించరా ?
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 22:(తెలంగాణ పత్రిక):-



దేశవ్యాప్తంగా ఏప్రిల్ ఒకటో తేదీ నుండి మొదలుకానున్న జాతి జనగణనలో బీసీ కులగణన చేపట్టాలనే ప్రధాన డిమాండ్ తో డిల్లి లోని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరే దురంతో ఎక్స్ప్రెస్ వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ జండా ఊపి ప్రారంభించారు.కొన్ని దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా సమగ్ర కులగణను చేపట్టాలని బీసీలు ఉద్యమాలు చేపడితే కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి ఏప్రిల్ 30,2025న జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో జాతీ జన గణనలో సమగ్ర కులగణన చేపడతామని ప్రకటించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జనగణనలో 33 ప్రశ్నలను రూపొందించి అందులో ఎస్సీ ఎస్టీ కుటుంబాలు ఎన్ని అడిగిన కేంద్ర ప్రభుత్వం బీసీ కుటుంబాల సంఖ్యను విస్మరించడం చాలా బాధాకరమన్నారు. కుక్కలను, పిల్లులను,పులులను లెక్కిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం బీసీల లెక్కలు తీయకపోవడం బాధాకరమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్జ కృష్ణా కుల్కచర్ల శ్రీనివాసు విక్రం గౌడ్, కనకాల శ్యామ్, మహేష్ యాదవ్, ఈడిగ శ్రీనివాస్, బొల్లేపల్లి స్వామి, రావుల కోల్ నరేష్, గూడూరు భాస్కర్, డ్యాగల్ శ్రీనివాస్, వీరస్వామి, గజ్జెల సత్యరాజు, కేయూ నాగరాజు గౌడ్, కొత్త నరసింహ స్వామి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తీర్చండి మాజీ సర్పంచ్ రాగిశెట్టి నారాయణ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 22



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట గ్రామ మాజీ సర్పంచ్ రాగిశెట్టి నారాయణ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోనీ గాంధీ వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ ద్వారా అందించే మంచినీరు ప్రజలకు అందక 22 రోజులు గడిచింది ఇప్పటివరకు అట్టి సమస్య గురించి పంచాయతీ అధికారులు పాలకవర్గం పట్టించుకున్న పాపాన పోలేదు గ్రామపంచాయతీలో పాలకవర్గం ఉండి కూడా మంచినీటి సమస్య ఏర్పడి 22 రోజులు గడిచినప్పటికీ ఇప్పటివరకు కూడా స్పందించి నీటి సౌకర్యం కల్పించలేదు వాగులో ఉన్నటువంటి పాత మోటారు ఒకవేళ రిపేర్ అయితే కనీసం రెండు లేక మూడు రోజులు పడుతుంది అటువంటిది 22 రోజులు గడిచిన పాలకవర్గం కానీ పంచాయతీ అధికారులు కానీ పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి ఇప్పుడే ఇలా ఉంటే గ్రామంలో రానున్న రథోత్సవం తోపాటు ఎన్నో పండుగలకు ఇబ్బంది కలుగుతుంది పాలకవర్గం ఉగాది రోజు కూడా కనీసం నీటి సౌకర్యం కల్పించలేదు ఇప్పటికైనా గ్రామపంచాయతీ పాలకవర్గంతో పాటు అధికారులు తక్షణమే స్పందించి గాంధీ వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ కు నీరు అందించి మంచినీటి సౌకర్యం అందించేల కృషి చేయాలని కోరారు

## గుర్తు తెలియని వాహనం ఢీ వ్యక్తి మృతి



తెలంగాణ పత్రికదజహీరాబాద్(ప్రతినిధి) మార్చ్ 22,

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందదు. ఆదివారం తెల్లవారుజామున సుమారు 05:00 గంటల సమయంలో హైవే పెట్రోలింగ్ విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ పి.రంగయ్య జహీరాబాద్ పాత ఆూ చెక్ పోస్ట్ నుండి బీదర్ వెళ్లే ప్రధాన రహదారిపై పెట్రోల్లింగ్ నిర్వహిస్తున్న సమయం లో రైల్వే గేటుకు సమీపంలో బీదర్ వైపు నుండి జహీరాబాద్ వైపు నడుచుకుంటూ వస్తున్న ఒక వ్యక్తిని,వెనుక నుండి వచ్చిన ఏదో ఒక గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి తల చిధ్రమై,తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న జహీరాబాద్ టౌన్ ఎస్.ఐ వినయ్ కుమార్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని అంబులెన్స్ ద్వారా జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మర్చురిలో ఉంచాం అని తెలియ చేసారు. మృతుని యొక్క వయస్సు సుమారు 30 నుండి 32 సంవత్సరాలు ఉన్నట్టు గుర్తించారు. ఈ ఘటనపై జహీరాబాద్ టౌన్ ఎస్.ఐ వినయ్ కుమార్ గారు కేసు నమోదు చేసి ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు దర్యాప్తు ప్రారంభించాము అని తెలియచేసారు. మరియు మృతునికి సంబంధించిన వివరాలు తెలిసిన వారు జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్లో తెలియ చేయాలనీ జహీరాబాద్ టౌన్ ఎస్.ఐ వినయ్ కుమార్ అన్నారు.

## హిమాయత్ సాగర్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదం

-ప్రమాదంలో యువకుడు మృతి.
మరో యువకుడి పరిస్థితి విషమం.

రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 22 తెలంగాణ పత్రిక.



హిమాయత్ సాగర్ వద్ద ఔటర్ రింగ్ రోడ్ పై ఆదివారం నాడు ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కర్మాన్ఘాట్ కు చెందిన ధీరజ్ వెంకట సాయి రామ్ తన స్నేహితుడితో కలిసి శంషాబాద్ నుండి గచ్చిబౌలి వైపు కారులో వెళుతుండగా ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి కారు అతివేగంగా డి కొనడంతో కారు ముందు భాగం లారీ కిందకు దూసుకుపోయింది. కారులో ప్రయాణిస్తున్న ధీరజ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాద తీవ్రతకు కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసం అయింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించారు.

# పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు ఘన సన్మానం



ఆత్మకూరు, మార్చి 22: (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కు, ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరీ రాజు, తిరుమలగిరి సర్పంచ్ బూర దేవేంద్ర రాజేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, పరకాల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు, మాజీ పిఎస్ఏ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ల ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఆత్మకూరు మండలంలోని తిరుమలగిరి గ్రామానికి జల దినోత్సవ సందర్భంగా విచ్చేసిన మంత్రి సీతక్కను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సాదరంగా ఆహ్వానించి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. సమావేశానంతరం ఏరుకొండ రవీందర్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం కోసం మంత్రి సీతక్క విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నందుకు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, రేవురి జయపాల్ రెడ్డి, కక్కేర్ల రాజు, ఎండి ఘఫూర్, రజనీకర్, అల్వాల రవి, భయ్యా కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ద

# తిరుమలగిరి గ్రామ సర్పంచికి మంత్రి ప్రశంసా పత్రం



ఆత్మకూరు : మార్చి 22, (తెలంగాణ పత్రిక):

జాతీయ జల దినోత్సవం పురస్కరించుకొని ఆత్మకూరు మండలంలోని తిరుమలగిరి గ్రామానికి హర్ ఘర్ జల్ ప్రశంస పత్రాన్ని గ్రామీణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, పరకాలఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం సర్పంచి బూర దేవేంద్ర రాజేందర్ కి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బూర దేవేంద్రని శాలువాతో సన్మానించిన అనంతరం తిరుమలగిరి దత్తత గ్రామంలో వందకు వందశాతం ఇంటింటికి నల్లాలు వాటి నిర్వహణ సక్రమంగా ఉందని గ్రామ ప్రజలు పూర్తిగా నల్ల నీటితోనే తాగునీటి అవసరాలు తీర్చుకుంటున్నారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరు నీటిని వృధా చేయకుండా వర్షం నీరును ఒడిసి పట్టుకొని భవిష్యత్తు తరాలకు నీటి సమస్యలు తలెత్తకుండా బాధ్యతగాయుతంగా వ్యవహరించాలని మంత్రి సీతక్క ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలు సూచించారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు ఒకరు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు

ఆత్మకూర్ : మార్చి 22, (తెలంగాణ పత్రిక):



ఆత్మకూర్ మండలంలోని కటాక్షపూర్ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలు అయిన విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానిక సీఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం తెల్లవారుజామున జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. హనుమకొండ నుంచి ములుగు వైపు వెళ్తున్న కారు, జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి అదుపుతప్పి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద సమయంలో కారులో ముగ్గురు వ్యక్తులు ప్రయాణిస్తున్నారు. ఢీకొట్టిన ప్రభావంతో రాకేష్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మిగతా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసు సిబ్బంది, 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని గాయపడిన వారిని కారులో నుంచి బయటకు తీశారు. అనంతరం వారిని చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సంతోష్ తెలిపారు.

# మండల కేంద్రంలో మహిళ సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ

**-ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 22

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ గారు మాట్లాడుతూ.. మహిళలను అన్ని రంగాలలో ముందు ఉంచాలనే సంకల్పంతో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజాపాలనకు నిదర్శనమని తెలిపారు మహిళలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని అన్నారు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ మాట్లాడుతూ తన స్వగ్రామం గంబిరావుపేట గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధతో నిధులు కేటాయింపు చేయిస్తానని అన్నారు. గంభీరావుపేట్ మండల కేంద్రంలో మూడు మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. నిధులు విడుదలైన సమాఖ్య భవనాల నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేయడం జరిగిందని చెప్పారు



కార్యక్రమంలో సర్పంచ్ మల్లుగారి పద్మా నర్సగౌడ్, ఉప సర్పంచ్ కమళాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్, సిరిసిల్ల బ్లాక్ అధ్యక్షులు సూర దేవరాజు, మాజీ జెడ్పిటిసి మల్లుగారి నర్సాగౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు స్థానిక నాయకుల తో పాటు జిల్లా మండల సమైక్య అధ్యక్షురాలు లింగారెడ్డి గారి భాగ్య కార్యదర్శి చీకొటి సుభద్ర కోశాధికారి క్యాతం శ్రీలత వివోఏ అధ్యక్షురాలు మమత వివో అధ్యక్షురాలు వివోలు తదితరులు పాల్గొన్నారు

# విశ్వబ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులుగా శిరప శ్రీనివాస్

కమలాపూర్ తెలంగాణా పత్రికా ప్రతినిధి (మార్చి 22)

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘసభ్యులు ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షుడిగా శిరప శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కన్నూరి వేణు, క్యాషియర్ గా కన్నూరి సంపత్ కుమార్, డైరెక్టర్లుగా పెండం వెంకటేశ్వర్లు, కందుకూరి శ్రీనివాసరావు, వల్లంపట్ల ప్రవీణ్, కన్నూరి విజయ్, రుద్రోజు రాజేష్ సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మాజీ అధ్యక్షులు విజయగిరి రవీందర్, మాజీ ప్రధాన కార్యదర్శి సిరికొండ సాంబయ్య కలిసి నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులు విజయగిరి రవీందర్





మాట్లాడుతూ ఈ సంఘంలో ఇంత దూరం ప్రయాణం చేయడం చాలా సంతోషంగా ఉందని అలాగే సంఘ సభ్యులు అందరూ సహకరించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . కొత్తగా అధ్యక్షునిగా ఎన్నికైన శిరప శ్రీనివాస్ మాట్లాడుతూ మా మీద నమ్మకంతో సంఘ సభ్యులు బాధ్యతలు అప్పజెప్పినందుకు సక్రమంగా బాధ్యతలు నిర్వర్తిస్తామని అలాగే సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నాద బ్రహ్మం, శ్రీరామోజు సతీష్ చారి, సిరికొండ నాగరాజు , వలబోజు నాగేశ్వర చారి, సిరికొండ నాగరాజు, లింగోజు శంకరాచారి, సిరికొండ రాజేష్, శ్రీరామోజు సాగర్, వల్లంపట్ల ఆనందాచారి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో కొనసాగే పరిస్థితి లేదు



**-25 న అభిమానులు శ్రేయోభిలాషులతో సమావేశం.కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా.**

**-నాలుగు దశాబ్దాల అనుబంధం తెంచుకోవడం నాకు బాధాకరమే.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మార్చ్ 22

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.20 మాసాల నుండి జగిత్యాల లో జరుగుతున్న పరిణామాలు కాంగ్రెస్ లో కొనసాగటం ఆలోచించుకునే పరిస్థితి కల్పించాయి.నా సమస్యకు పరిష్కారం లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ లో కొనసాగటం సాధ్యం కాదు అని అభిప్రాయానికి వచాను. నాలుగు దశాబ్దాల అనుబంధం తెంచుకోవ బాధాకరం.అది నుండి ప్రజల పక్షం నిలబడి అధికార పార్టీ లో ఉండి కూడా పోరాటం చేసిన.ఉమ్మడి రాష్ట్రంలో వై ఎస్ రాజశేకర్ రెడ్డి సకాలంలో రుణాలు చెల్లించిన వారికి ప్రోత్సాహకంగా రూ.5000 చెల్లిస్తామని హామీ ఇచి, జగిత్యాలలో అమలు చేయకపోవడంతో రైతులకు ప్రోత్సాహకం అందించాలని మంత్రి గా ఉండి కూడా ధర్నా చేసిన అని గుర్తు చేసిన.ఎలెక్ట్రిసిటీ అదనపు బిల్లు ఉపసంహరించాలని ఎమ్మెల్సీగా ఉండి కూడా ఉద్యమించిన.నా సమస్యకు పరిష్కారం లేకపోవడంతో,శ్రీధర్ బాబు అనుబంధం తో మాట్లాడారు.నా సమస్యకు ఎవరి వద్ద పరిష్కారం లేదు.పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా చూడాలని సూచించాను.ప్రతిపక్ష పార్టీ గా దశాబ్ద కాలంగా పని చేసి, అధికారం వచ్చిన తర్వాత మా హక్కులు కాలారాస్తుంటే ఎంతకాలం భరించాలి.కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపు దారులు పార్టీ నీ నడిపిస్తున్నారు. రాజకీయమే గౌరవం కోసం.. ఆ గౌరవం లేకపోవడంతో పార్టీ లో కొనసాగటం వల్ల ప్రయోజనం ఏమిటి.నా పరిస్థితి వివరించిన తర్వాత శ్రీధర్ బాబు కూడా సమాధానం చెప్పలేకపోయారు. జగిత్యాలలో కాంగ్రెసు ను ఐక్యంగా నిలపడానికి ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు అండగా నిలవడంతో ఈ స్థాయిలో ఎదిగిన.టీడీపీ పాలనలో సైతం లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది.2014 లో కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాం.ఓడిన ఎన్నడూ నాకు ఓటమి అనే భావన రాకుండా,కార్యకర్తలు, అభిమానులు,మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తల హక్కుల కోసం పోరాటం చేసిన.

## నాలో అసహనం పెరుగుతుంది.

ప్రత్యర్థి పై పోరాటం చేయటం. సహజం కానీ సొంత పార్టీ పై పోరాటం చేయటం ఎంత బాధాకరం .మున్సిపల్ ఎన్నికల్లో నేను ప్రతిపాదించిన వారికి టిక్కెట్లు వచ్చిన వారికి ఎన్నికల్లో ప్రచారం చేయలేకపోయిన. కాంగ్రెస్ లో కొనసాగటం సరి కాదని, వైదొలగాలని అభిప్రాయానికి వచ్చిన.25 న స్థానిక బండారి గార్డెన్ లో రాజకీయ సహచరులు, అభిమానులు, శ్రేయోభిలాశులతో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటాం. రాష్ట్ర నాయకత్వం అధిష్టానం పై నెట్టివేస్తున్నారు.నాకు అన్యాయం జరగడంలో ఎమ్మెల్యే పాత్ర సైతం ఉంది.తెలంగాణకు ఆధారం ప్రాణహిత నది.ప్రాణహిత నీరు వృధాగా పోతున్న నీటిని ఉపయోగించుకోవాలని తుమ్మడి హేట్టి వద్ద నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు.ఆదిలాబాద్ నుండి రంగారెడ్డి వరకు త్రాగు నీరు,సాగు నీరు పారిశ్రామిక అవసరాలకు ఆధారం ప్రాణహిత. తుమ్మడి హేట్టి జాప్యం తో ఉత్తర తెలంగాణ కరువు తలెత్తే ప్రమాదం ఉంది.ఇంత వరకు మేడిగడ్డ పునరుద్ధరణ చేపట్టడం లేదు.కాంట్రాక్టర్ మరమ్మత్తు పనులు చేపట్టకపోతే ప్రభుత్వమే చేపట్టి, కాంట్రాక్టర్ పై క్రిమినల్ చర్యలు తీసుకోవచ్చు.తుమ్మడి హేట్టి బ్యారేజ్ నిర్మాణం ఎన్నికల్లో మేనిఫెస్టోలో పేర్కొన్నారు. ప్రజాహిత అంశాలు విస్మరించడం ఎంత వరకు సమంజసం. రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల ప్రభావం జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పై ప్రభావం చూపుతుంది.మంత్రిగా నాకు అర్హత ఉంది. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా మండలి లో ఒంటరి పోరు చేసిన.రేవంత్ రెడ్డి,భట్టి విక్రమార్క లా నేను నా స్థాయిలో పోరాటం చేసిన.నా సంయమనానికి పరిమితి ఉండదా. ప్రజాస్వామ్యంలో నా స్వేచకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటున్న.25 నా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాం.జగిత్యాల తో నా అనుబంధం ఎవరు తెంచలేరు.నా చివరి శ్వాస వరకు జగిత్యాల తో అనుబంధం కొనసాగుతుంది.

# అంతర్జాతీయ జల దినోత్సవం

**-తిరుమలగిరిలో అవగాహన కార్యక్రమం**
**-మిషన్ భగీరథ నీరు ఆరోగ్యానికి మంచివి**
**-పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

**ఆత్మకూరు, మార్చి 22: (తెలంగాణ పత్రిక)**

అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదివారం ఆత్మకూరు మండలంలోని తిరుమలగిరి గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలతో మమేకమయ్యారు. గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ శుద్ధమైన తాగునీరు ఆరోగ్యకరమైన జీవనానికి ఎంతో అవసరమని తెలిపారు. కొంతమంది ఆర్వో ప్లాంట్లలో వచ్చే నీరు మాత్రమే మంచిదని భావిస్తున్నారని, కానీ మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న తాగునీరు శాస్త్రీయంగా శుద్ధి చేయబడినదని, ఆరోగ్యానికి అనుకూలమని చెప్పారు. ప్రజలు ఆర్వో నీళ్లకన్నా మిషన్ భగీరథ నీటిని త్రాగడం మంచిదని సూచించారు. అలాగే గ్రామాల్లో నీటి సంరక్షణ చాలా ముఖ్యమని, ప్రతి ఇంటి వద్ద తప్పనిసరిగా ఇంకుడు గుంతలు (రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్) నిర్మించుకోవాలని మంత్రి ప్రజలకు సూచించారు. వర్షపు నీటిని భూమిలోకి చొరబెట్టడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. గ్రామీణ మహిళల ఆర్థిక అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని మంత్రి వివరించారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా బలపడాలని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని




కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథ ప్రాముఖ్యతను వివరించారు. గ్రామీణ ప్రాంతాలకు శుద్ధమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోందని చెప్పారు. అనంతరం మిషన్ భగీరథ అధికారులు ఆర్వో నీరు , మిషన్ భగీరథ నీటి మధ్య ఉన్న సాంకేతికంగా తేడాలను గ్రామ ప్రజలకు ప్రదర్శన ద్వారా వివరించారు. నీటి శుద్ధి విధానం, అందులో ఉండే ఖనిజాల ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్, పరకాల ఏసిపి సతీష్ బాబు, ఆర్డీవో నారాయణ, తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ అధికారులు, ఏఎంసీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, తిరుమలగిరి సర్పంచ్ బూర దేవేంద్ర రాజేందర్, ఆత్మకూరుసర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, పరకాల నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, స్థానిక సర్పంచులు ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి రూ 10,000 ల ఆర్థిక సహాయం

**-ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గుణ సాగర్ నేత.**

**వీణవంక ప్రతినిధి,మార్చి 22( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కొత్త గట్టు సదానందం మంగలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారి పాప అనారోగ్యంతో బాధపడుతూ చనిపోవడం జరిగింది వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వికలాంగులకు జైపూర్ ఫుట్, వయోవృద్ధులు లకు వీల్ చైర్ లను అందిస్తున్నాము.నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం ఉచిత కంటి వైద్య శిబిరాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నాము. తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన



శిబిరాలను ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ వరంగల్ జిల్లాలలో పది సంవత్సరాల నుండి నిర్విరామంగా పని చేస్తున్నాము. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నతమైన ఉద్యోగం చేస్తూ జన్మించిన గడ్డపైన సేవ చేయడం పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



ఈకార్యక్రమంలో ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత శివాలయం గుడి చైర్మన్ పల్లె బోయిన రాజ్ కుమార్ యాదవ్, అందె కుమార్, జీడి వెంకటస్వామి, మారముల్ల సోను, బూర ప్రభాకర్ తిదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించకుండా ఎయిర్టెల్ నెట్వర్క్ కేబుల్ తవ్వకాల పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన

**-మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్ ..**
**-ఎయిర్టెల్ నెట్వర్క్ తవ్వకాల పట్ల పైప్ లైన్ లీకేజ్ తో నీటి అంతరాయం..**

**నర్సంపేట మార్చి 22 తెలంగాణ పత్రిక**

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ మెయిన్ రోడ్డు,ద్వారక పేట మెయిన్ రోడ్డు నందు ఎలాంటి అనుమతులు లేకుండా ఎయిర్టెల్ నెట్వర్క్ వారు భారీ వైబ్రేటర్ మిషన్ వాహనంతో కేబుల్స్ వేసేందుకు తవ్వకాలు జరపడం జరిగింది..అనుమతి లేకుండా,నిబంధనలకు విరుద్ధంగా రోడ్లను తవ్వడం వల్ల వాటర్ పైప్లైన్ పలిగిపోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు..మున్సిపాలిటీ నుండి సరైన అనుమతి తీసుకోకుండా రాత్రికి రాత్రే తవ్వకాలు జరపడం సరైనది కాదు అంటూ మండిపడ్డారు..పగిలిన పైప్ లైన్లను వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా



చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.. నిబంధనలు ఉల్లంఘించి తవ్వకాలు జరిపిన ఎయిర్టెల్ నెట్వర్క్ యాజమాన్యంపై మున్సిపల్ చైర్ పర్సన్ పోలీసులకు ఫిర్యాదు చేసి..వారిపై పల్లు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయించడం జరిగింది..ఇకముందు మిషన్లతో తవ్వకాలు జరపకూడదని..ప్రవేట్ సిబ్బంది చేతే పనులు చేయించాలని వారు హెచ్చరించారు..రేపటిలోగా దెబ్బతిన్న పైప్లైన్లకు మరమ్మతులు పూర్తి చేయించి



నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ బీరం భరత్ రెడ్డి,హనుమకొండ శ్రీధర్, బాణాల ప్రసన్న శ్రీనివాస్, పొన్నాల మనీషా ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాట ప్రభాకర్, కీసర వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మెరుగు కిరణ్, ఉప్పుల శాలూమ్, దేవోజ్ హేమంత్, చీకటి శివమణి, మున్సిపల్ టౌన్ వాటర్ లైన్ ఇంచార్జ్ కాట శ్రీను, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# కళ్యాణ మండపం కలశం ఊరేగింపు

**-స్వామివారి 50,వ కళ్యాణ మహోత్సవాన్ని చూద్దాం రారండి**
**-అర్థ శతాబ్ది ఉత్సవాలు ఏర్పాట్లలో నిమగ్నమైన గ్రామ పెద్దలు**

**కోదాడ, మార్చి 22 తెలంగాణ పత్రిక:**

మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో వేంచేసియున్న సీతారామ స్వామి దేవాలయం నిర్మించి 49 సంవత్సరాలు పూర్తయఅర్థ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్వామివారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుటకు ఏర్పాటు చేసినటువంటి కళ్యాణ మండపం పై కలశం ను గ్రామంలో ఊరేగింపుగా మేళతాళాలతో బాణాసంచి కాల్పులతో నిర్వహించారు. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో నీళ్లు ఆరగించి కానుకలను కొబ్బరికాయలను సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు తెలిపిన వివరాల ప్రకారం ఆలయ నిర్మాణాన్ని గుడిబండ గ్రామంలో 1976 వ సంవత్సరంలో సీతారాముల వారి గుడి నిర్మాణం జరిగిందని అప్పటినుండి ఇప్పటివరకు సీతారాముల వారి కళ్యాణం 49 సంవత్సరాలు పూర్తి చేసుకుని 2026 సంవత్సరం 50వ సంవత్సరం అర్థ శతాబ్ది ఉత్సవాలను జరుపుకుంటున్నామని తెలిపారు.ఆ పూర్వ కాలంలో చింతా చంద్రారెడ్డి, మాలి పటేల్ కురుకుంట్ల వెంకట్ రెడ్డి, వీర రాఘవరెడ్డి, బత్తుల నరసమ్మ, శ్రీనివాసుల రాములమ్మ, తుమాటి పెద్ద బిక్షం రెడ్డి, చిన్న బిక్షామ్మరెడ్డి ,తుమాటి కనకారెడ్డి, దాసిరెడ్డి, ఇర్ల చిన్న పుల్లారెడ్డి, ఎరగాని గురువయ్య, కుక్కడపు బుచ్చయ్య అనేక మంది పెద్దలు కలిసి ఈ యొక్క దేవాలయం నిర్మిణం తమ శక్తి వంచన లేకుండా కృషి చేశారని గత కొన్ని సంవత్సరాలుగా చింతా పెద్ద చంద్ర రెడ్డి, ధర్మకర్తగా ఉంటూ సీతారాముల వారి కల్యాణం మరియు అన్నదాన కార్యక్రమాలు నిర్విఘ్నంగా నిర్వహించారని తెలిపారు. ఈ రామాలయానికి ఎలాంటి భూములు గాని ఆస్తులు గాని లేవని ప్రతి సంవత్సరం దాతల యొక్క విరాళాలతోటే ఈ కార్యక్రమం జరుగుచున్నది. ఈసారి స్వామివారి కళ్యాణం కనుల పండుగగా జరగబోయే సీతారాముల వారి కళ్యాణము, కళ్యాణ మండపము పై కలశ స్థాపన కొరకై ఊరేగింపు నిర్వహిస్తున్నామని ఏప్రిల్ 27వ తారీఖున ఉదయం మండపం వాస్తు శాంతి కలిసే స్థాపన హోమము పూజా కార్యక్రమాలు జరుగుతున్నవి. 27వ తారీఖున సీతారాముల



వారి కళ్యాణము ఘనంగా మహా అన్నదానాన్ని నిర్వహించబోతున్నామని గుడి బండ చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించి అర్థ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింత రాధా రెడ్డి కుటుంబం, ఎరగాని లక్ష్మయ్య చింతా మాధవరెడ్డి ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, పులి వెంకటేశ్వర్లు, ఇర్ల నరసింహారెడ్డి, చింత వెంకటరెడ్డి, అనంతు బాలకృష్ణ, ఎరగాని రాధాకృష్ణ, చారి, పులి గామయ్య, మాదాసు శ్రీను, గీత లక్ష్మి మాధవి తదితరులు పాల్గొన్నారు.

# తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుని అరెస్టు అప్రజాస్వామికం

**-తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడిగే నాగేశ్వరరావు దొర**
**-భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం కలిగించే విధంగా పోలీసులు వ్యవహరించడం దురదృష్టకరం**



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**

మహబూబాబాద్ జిల్లా, ఆదివారం రోజున గూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, మహబూబాబాద్ జిల్లా, కురవి మండలంలో జరగవలసిన జిల్లా కమిటీ ఎన్నిక బయలుదేరిన తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అరుణ్ కుమార్ ను అరెస్టు చేయడం అప్రజాస్వామ్యమని, భారత రాజ్యాంగానికి, హక్కులకు భంగం కలిగించే విధంగా పోలీసులు వ్యవహరించడం దురదృష్టకరమని, ఈ అక్రమ అరెస్టును గూడూరు మండల కేంద్రానికి చెందిన, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడగే నాగేశ్వర రావు దొర ఘాటుగా ఖండించారు. భారత రాజ్యాంగంలోని సమాన హక్కులు ప్రతి పౌరునికి ఉంటాయని, ఆదివాసి అనే చులకన భావనతో, అణగదొక్కే ధోరణితో పోలీసు యంత్రాంగం వ్యవహరించడం సరైన పద్ధతి కాదని, కురవి మండలం పాకిస్తానో, ఆఫ్ఘనిస్తానో కాదని, మా రాష్ట్ర అధ్యక్షుడికి ఆధార్ కార్డు కూడా ఉందని, ఈ దేశ పౌరుడేనని, పైగా ఆదివాసి బిడ్డ అనే చులకన భావంతో అడ్డుకోవడం, అక్రమ అరెస్టులు చేయడంతో ఉద్యమాన్ని అనుచలేరని, ఆపలేరని పోలీసులు అడ్డుకున్నంత మాత్రాన, జిల్లా కమిటీ ఎన్నిక ఆగదని, అక్రమ అరెస్టును ఖండిస్తూ... బరాబర్ జిల్లా కమిటీ ఎన్నిక కొనసాగుతుందని ఘాటుగా హెచ్చరించారు. ఇంతకు వంద రేట్లు ఎక్కువ ఉత్సాహంతో జిల్లా కమిటీ ఎన్నిక జరుగుతుందని, తదుపరి తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సంజీవ్, సారయ్య, నర్సింగ రావు, సునీల్, మహేందర్, తదితర ముప్పై మందికి పైగా ఆదివాసి తుడుందెబ్బ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ వార్డు మెంబర్లు

**-బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 22:(తెలంగాణ పత్రిక):-**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన కు ఆకర్షితులై స్వచ్ఛందంగా పలువురు కాంగ్రెస్ పార్టీలోకి చేరడం శుభపరిణామమని కలిసికట్టుగా మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం గ్రామానికి చెందిన పలువురు వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం ఎమ్మెల్యే బిఎల్ఆర్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని గ్రామాలు నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో పది సంవత్సరాలు పరిపాలించిన గ్రామాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి గ్రామంలోని మూడవ వార్డు మెంబర్ చెలిమెల కవిత, నాలుగో వార్డ్ మెంబర్ మోతే వెంకటయ్య బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. సర్పంచ్ వల్దాసు సుజాత సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో పెద్దమ్మ తల్లి దేవాలయానికి నూతన బోర్ మోటర్

-ప్రారంభించిన టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్



నర్సంపేట మార్చి 22 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణలోని వరంగల్ రోడ్ లో గల పెద్దమ్మ తల్లి దేవాలయనికి..దేవాలయం కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు.. శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి వారి ప్రత్యేక నిధుల నుండి బోర్ మోటర్ అందజేయగా.. టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ పెద్దమ్మ తల్లి దేవాలయం కార్యవర్గ సభ్యులందరితో కలిసి నూతన మోటార్ ను ప్రారంభించడం జరిగింది..ఆలయానికి వచ్చే భక్తులకు నీటి ఎద్దడి కలగకుండా ఉండేందుకు,ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీరు ఇతర అవసరాల బోర్ మోటార్‌ను అందజేసిన శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు..భవిష్యత్తులో కూడా దేవాలయానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు సహకారం అందిస్తామని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దమనుషులు ముత్యాల సతీష్,కొలువుల వెంకటేశ్వర్లు,కటా ప్రభాకర్,27వ వార్డు కౌన్సిలర్ ములకల సాంబయ్య వినోద,మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి,మాజీ వార్డ్ మెంబర్ గండు గిరి,యువజన కాంగ్రెస్ నాయకులు పంబి వంశీ కృష్ణ,ములకల మనీష్,దేవోజు హేమంత్, చీకటి శివమణి,ఆలయ కార్యవర్గ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## భవన నిర్మాణ తాపీ మేస్త్రి సంఘంలో నూతన ఎన్నికలు

-అధ్యక్షులు గా కాటబోయిన సాంబయ్య ఘన విజయం



నర్సంపేట మార్చి 22 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణం యందు ఆదివారం రోజు 22 మార్చి 2026 ఆదివారం ఉదయం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రక్కన భవన నిర్మాణ తాపీ మేస్త్రి సంగం నర్సంపేట కార్యాలయం నందు అధ్యక్ష పదవి ఎన్నికలు నిర్వహించగా కాటా బోయిన సాంబయ్య 46 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గెలుపొందిన సాంబయ్య మాట్లాడుతూ ఎన్నికల అధికారులు కుమారస్వామి ఉప సాంబయ్య లక్క నరేందర్ లు నిర్వహించగా రుద్రారపు పైడయ్య అనంతగిరి రవి కాటబోయిన సాంబయ్య లు బరిలో ఉండగా 328 ఎన్నికలలో పాల్గొనగా కాటబోయిన సాంబయ్య కు 185 రుద్రారపు పైడయ్యా కు 137 అనంతగిరి రవికి 06 ఓట్లు బ్యాలెట్ బాక్స్ యందు ఎన్నికల నిబంధన ముద్ర గుర్తుపై సూచిస్తూ సమయపాలన పాటిస్తూ సజావుగా ఎన్నికలు ముగించగా సంఘ అభివృద్ధి ప్రదాతలు లక్క కొమురయ్య లక్క చంద్రయ్య విగ్రహాలకి పూలమాల సమర్పించి స్థానిక కనకదుర్గమ్మ ఆలయంలో టెంకాయలు సమర్పించి నాతోటి కార్మికులతో ర్యాలీగా నగరంలో పర్యటించడం జరిగింది అన్నారు.

## కేరళ అసెంబ్లీ ఎన్నికల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ, మార్చి 22 తెలంగాణ పత్రిక:



కేరళ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు కేరళలోని కే పి సి సి కార్యాలయంలో ఆదివారం జరిగిన ఏఐసీసీ పరిశీలకుల సమావేశంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్, దీపా దాస్ మున్షీ, కే పి సి సి అధ్యక్షుడు సన్నీ జోసెఫ్ లతో పాటు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొన్నారు.

## నర్మేట రైతు మహోత్సవానికి తరలి వెళ్లిన వీణవంక మండల రైతులు

- రైతులతో పాటుగా బస్సులో వెళ్లిన ఏవో గణేష్..



వీణవంక ప్రతినిది, మార్చి 22( తెలంగాణ పత్రిక).

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు మహోత్సవాన్ని సిద్దిపేట జిల్లా నర్మెట లో జరగనున్నందున, ఆదివారం వీణవంక మండలానికి చెందిన నాలుగు క్లస్టర్ల రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్సులలో పెద్ద ఎత్తున తరలి వెల్లారు. నర్మేటలో రైతు మహోత్సవ సందర్భంగా పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, పామాయిల్ రిఫైనరీ శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,సహచర మంత్రివర్గం చేతుల మీదుగా రైతు భరోసా విడుదల,15 రకాలస్టాల్ల పరిశీలన రైతు మహోత్సవం జరగనున్నందున, రైతు మహోత్సవ సభకు వీణవంక మండల రైతులతో పాటుగా వ్యవసాయ అధికారి గణేష్, ఏఈవోలు గౌతమి, అచ్యుత్, సంగీత, శ్రావణ్ ఆయా క్లస్టర్ల పరిధిలోని రైతులను బస్సుల లో తీసుకువెళ్లారు.

## సిసి రోడ్లు ప్రారంభించిన మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి



నల్లబెల్లి మార్చి 22 తెలంగాణ పత్రిక

నందిగామ గ్రామంలో 1 4 8 వార్డులో గ్రామ సర్పంచ్ భూక్య భాస్కర్ సిసి రోడ్లు ప్రారంభం చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి నల్లబెల్లి మండల ముఖ్య నాయకులు మునీందర్ చరణ్ సింగ్ ద్యాగల కృష్ణ ఎరుకల నరేష్ సర్పంచ్ జెట్టి రామ్మూర్తి అఖిల్ నందిగామ గ్రామ పార్టీ అధ్యక్షుడు జంగిలి మోహన్ రేలకుంట గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంగల దాసు రమేష్ అలాగే ఒకటవ వార్డ్ నెంబర్ ఇంగోలి ఉమా పదోవ వార్డు నెంబర్ గాజులపాటి రవి నందిగామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు డుకిరే గోపాల్ వైనాలా పవన్ మోర్తాల మనోహర్ రావు మోర్తల రామారావు మోర్తల రఘుపతి మేడిపల్లి ప్రభాకర్ జంగిలి రాజు భూక్య రాజు భూక్యా సకులు పోరిక హనుము గుగులోతు రఫీద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీవరసిద్ధి వినాయక కమిటీ ప్రధాన కార్యదర్శిగా హాజీ నాయక్

కోదాడ, మార్చి 22 తెలంగాణ పత్రిక:



కోదాడ పట్టణంలోని 19వ వార్డు భవానీ నగర్ లోని శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శిగా హాజీ నాయక్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన ఎన్నికలో వార్డ్ కౌన్సిలర్ కోటిరెడ్డి, పెద్దల సమక్షంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా హాజీ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన ఆయన, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కోదాడ శాఖ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కొనసాగుతున్నారు.

## గరికపాటి మీకు ఆకలి అంటే ఏమిటో తెలుసా

-బహుజన వేదిక రాష్ట్ర కన్వీనర్ కస్తూరి రాములు


కోదాడ, మార్చి 22 తెలంగాణ పత్రిక:



పేదరికం అంటే ఏమిటో తెలియని గరికపాటి పాఠశాల విద్యార్థుల మధ్యాహ్న భోజనంపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడం పట్ల బహుజన వేదిక రాష్ట్ర కన్వీనర్ కస్తూరి రాములు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కోదాడలో ఆదివారం ఆయన మాట్లాడుతూ, మాటలను అమ్ముకొని బ్రతికే వారికి పేదవాడి ఆకలి గురించి ఏమి తెలుసు? అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమజీవులు చెమట, రక్తం దారపోసి దేశానికి సంపద ఉత్పత్తి చేసే పేదవాడి శ్రమ గురించి ఏమి తెలుసునని వ్యాఖ్యానించారు. ఈ దేశంలో పేదవారికి కూడు, గుడ్డ, నీడ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అని అన్నారు. ప్రవచనాలు చెబుతున్నామని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం తగదన్నారు. ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ హాస్టల్స్ లో చదువుకొని ఉన్నత పదవుల్లోకి వెళ్లారని, కాలే కడుపులతో చదువుకోవడం ఎలా అని ప్రశ్నించారు. గరికపాటి తన వ్యాఖ్యలు ఉపసంహరించుకొని, భేషరతుగా క్షమాపణ చెప్పాలని రాములు డిమాండ్ చేశారు.

## గంగదేవిపల్లి గ్రామాన్ని దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామంగా మార్చడంలో కీ,, శే,, కూసం రాజమౌళి కీలక పాత్ర పోషించారు





-కీ,, శే ,,కూసం రాజమౌళి ని ఆదర్శంగా తీసుకుని గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

పరకాల గీసుకొండ మార్చి 22 తెలంగాణ పత్రిక

గంగదేవిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కీ,, శే,, కూసం రాజమౌళి సంతాప సభలో మంత్రి సీతక్క తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జాతీయ ఆదర్శ గ్రామంగా పేరుగాంచిన గంగదేవిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కీ శే కూసం రాజమౌళి సంతాప సభలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజమౌళి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ...గంగాదేవి పల్లి గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ, గంగదేవిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో రాజమౌళి పాత్ర విశేషమని కొనియాడారు. గ్రామాన్ని ప్రపంచ స్థాయిలో తీసుకువెళ్లడంలో ఆయన పాత్ర కీలకం అన్నారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.వారి ఆలోచనలతో దేశ విదేశాల నుండి వచ్చి గ్రామాన్ని సందర్శించారని అన్నారు.అలాగే గ్రామంలో



పరిశుభ్రత, తాగునీటి నిర్వహణ, చెట్ల పెంపకం, సంపూర్ణ మద్యనిషేధం, విద్యాభివృద్ధి వంటి అంశాలలో కమిటీలను ఏర్పాటు చేసి ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని అభివృద్ధి చేశారన్నారు.రాజమౌళి మరణం గ్రామానికి తీరని లోటని, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగుదాం అన్నారు. అంతకుముందు ప్రభుత్వ పాఠశాలలో బాలవికాస ఆధ్వర్యంలో కీ శే కూసం రాజమౌళి జ్ఞాపకార్థంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ లాబ్ ను వారు ప్రారంభించారు.రాజమౌళి సేవలు చిరస్మరణీయం అన్నారు. వారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు భావితరాలకు గుర్తుండేలా చూడాలని అన్నారు.

# అమ్మ... వన దుర్గమ్మ.. చల్లంగా చూడమ్మా

-ఆదివారం భక్తులతో జనసంద్రమైన ఏడుపాయల క్షేత్రం
-వన దుర్గమ్మకు పలు మొక్కులు చెల్లించుకున్న భక్తులు
-మంజీరా లో పుణ్యస్నానమాచరించి అమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు

పాపన్నపేట, ప్రతినిధి మార్చి 22:(తెలంగాణ పత్రిక)

ఎటు చూసినా జనమే జనం.. అందరిలో భక్తి భావం.. ఆధ్యాత్మిక వాతావరణం ఆలయం చుట్టూ పచ్చని చెట్లు, గలగల పారే గంగమ్మ పరవళ్ళు.. ప్రకృతి ఒడిలో సేద తీరుతున్నామనిపించే వాతావరణం.. ఇది ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వన దుర్గామాత క్షేత్రం ఆదివారం వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయల భక్తులతో జనసంద్రమైంది. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసాయి. ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలు, సారెతో అందంగా అలంకరించి భక్తులకు వన దుర్గమ్మ





దర్శనం కల్పించారు. వెండి కళ్ళు, కిరీటం, హారంతో అమ్మవారు భక్తులకు శోభాయానంగా దర్శనమిచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యామ్, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నది పాయలు పుణ్యస్నానాలు ఆచరించి వన దుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుళ్ల మధ్య బోనాలు, ఒడిబియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వన దుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. చల్లంగా చూడమ్మా.. వన దుర్గమ్మ తల్లి అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు.

# ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటినా అభివృద్ధి శూన్యం

-దోమకొండ మండల బిఆర్ఎస్ నాయకులు

కామారెడ్డి , మార్చి 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటిన ఎలాంటి అభివృద్ధి జరగలేదని కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం టిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మేరకు ఆదివారం దోమకొండ మండల కేంద్రంలోదోమకొండ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొన్న అసెంబ్లీలో ఇట్టి సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 26 నెలలు దాటినా రాష్ట్రంలో ఎక్కడా కూడా ఒక్క అభివృద్ధి పని జరగలేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పటైనా నాటి నుండి గతంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ పైన విమర్శలు చేయడానికే ఈ ముఖ్యమంత్రి కి పనిగా మారిపోయిందని,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఎంత అభివృద్ధి చేశారో రాష్ట్ర ప్రజలందరికి తెలుసని అన్నారు. ముఖ్యమంత్రి గత ప్రభుత్వంలో ఉన్న సంక్షేమ పథకాలను కొనసాగించడం చేతగాక ముఖ్యమంత్రినని మర్చిపోయి నోటికి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభత్వం వచ్చిన తరువాత మూడో సారి అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందనిఅప్పుడు అధికార దాహంతో ఇచ్చిన హామీలలో ఆరు గ్యారంటీలతో పాటు 420 హామీలు ఏ ఒక్కటి కూడా బడ్జెట్లో లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కుంచాల శేఖర్,మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ కొడిప్యాక తిరుపతి గౌడ్,సంగమేశ్వర్ గ్రామ



సర్పంచ్ లోయపల్లి శ్రీనివాస్ రావు,ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు బోరెడ్డి కిషన్ రెడ్డి,పార్టీ మండల యూత్ అధ్యక్షులు పాలకుర్తి శేఖర,కానుగంటి నాగరాజు,కడారి రమేష్,మురళి,బుర్రి రవి,బీసు సతీష్,ఆశంశెట్టి పోశయ్య, మన్నె సాయిరెడ్డి,నేతుల శ్రీనివాస్ యాదవ్,బొమ్మెర గంగాధర్,కొండ శ్రీనివాస్,చెన్నుగారి నర్సింలు,కుందెన వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి. కౌన్సిలర్ షాబుద్దీన్

-కౌన్సిలర్ షాబుద్దీన్
- నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీమ్

కోదాడ, మార్చి 22 తెలంగాణ పత్రిక:

యువజన కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీమ్ అన్నారు. ఆదివారం మాతా నగర్ 27వ వార్డు యూత్ ప్రెసిడెంట్‌గా షేక్ సైదాను నియమించారు. కౌన్సిలర్ షాబుద్దీన్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో అజీమ్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లో చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వార్డు స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి, కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను గడప,గడపకు తీసుకు




వెళ్లేందుకు యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కొత్తగా ఎన్నికైన సైదాకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాల్,హరిఫ్,కాశీం, మున్నా, బాబ్బు,రహీం, సాయి, శ్రీను,జలాల్, ఉమార్, హనీఫ్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# కారు బైక్ డీ ఒకరి పరిస్థితి విషమం

ఊర్కొండ మార్చి 22 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఊర్కొండపేట నుండి ఊర్కొండ రోడ్డులో ఈ ఘటన జరిగింది. ఊర్కొండపేటకు చెందిన ప్రైవేట్ డ్రైవర్ ఎండి ఖుర్షీద్ అలీ మరియు వంగూరు మండలం మాచినోని పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి ఇద్దరు ఢీకొనడంతో ఈ ఘటన చోటు చేసుకోవడం జరిగింది.ఈ రోడ్డు ప్రమాదంలో ఎండి ఖుర్షీద్ కు బలమైన గాయాలైన సందర్భంగా కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. దీనికి మూలమలుపే ప్రధాన కారణమని స్థానికులు అంటున్నారు. తదుపరి విచారణ చేపడతామని పోలీస్ సిబ్బంది అన్నారు



# మారుతీ ఇన్ హోటల్లో ఆకస్మిక తనిఖీలు

నిర్మల్ జిల్లా తెలంగాణ పత్రిక మార్చ్ 22

నిర్మల్ రూరల్: జిల్లా జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు మండలంలోని మంజులాపూర్ లో గల మారుతి హోటల్ లో రూరల్ పోలీసులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు రూరల్ ఎస్సై లింబాద్రి తెలిపారు. లాడ్జిల్లో బస చేసే వారి యొక్క రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లాడ్జిల్లో సరైన ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని, అందరి వివరాలు రికార్డుల నమోదు చేయాలని సూచించారు. చట్ట విరుద్ధంగా ఎవరికి గదులు ఇవ్వవద్దన్నారు. అనుమానితుల వివరాలను వెంటనే తమకు తెలియజేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# కాంగ్రెస్ గూటికి చేరిన సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సగౌడ్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 22

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు మల్లు గారి పద్మ నర్సాగౌడ్ నీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు సర్పంచ్ తో పాటు వార్డ్ మెంబర్ గొల్ల సుశాంతిక నిశాంత్ వీరబోయిన నరేష్ బిఆర్ఎస్ నాయకులు చేరాల రాజాగౌడ్ పార్టీలో చేరారు ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో గెలిచిన మల్లు గారి పద్మ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పార్టీ కి బలం చేకూరింది అనంతరం సర్పంచ్ పద్మ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసమే అధికార పార్టీలోకి వెళ్లడం జరిగిందని రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీలో చెరుకైన పాత్ర పోషిస్తానని గ్రామ అభివృద్ధి కోసం తనకు పార్టీ సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హమీద్ నాయకులు అక్కపెల్లి బాలయ్య బంగ్లా రాజుగౌడ్ దేశెట్టి రాజశేఖర్ గోపయ్య గారి లక్ష్మీనారాయణ గౌడ్ లక్కం నాంపల్లి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పిట్టల రవీందర్ కుటుంబాన్ని పరామర్శించిన శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్



వీణవంక ప్రతినిధి, మార్చి 22 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రానికి చెందిన తెలంగాణ స్టేట్ మత్స్య పారిశ్రామిక మాజీ ఛైర్మన్ పిట్టల రవీందర్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా, ఆదివారం శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ వారి కుటుంబాన్ని పరామర్శించి, మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ కె డి సి సి వై ఛైర్మన్ పింగిలి రమేష్, పింగిలి శ్రీనివాస్, రాయిశెట్టి మధునయ్య, రాయిశెట్టి శ్రీనివాస్,చొప్పరి సారయ్య, జవాజి చిరంజీవి, జోడు కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సీ వెంటనే ప్రకటించాలి

-మెదక్ జిల్లా తపస్ కోశాధికారి మంగ నర్సింలు

పాపన్నపేట, ప్రతినిధి మార్చి 22:(తెలంగాణ పత్రిక)

ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ తో పాటు డీఏ లను వెంటనే ప్రకటించాలని తపస్ మెదక్ జిల్లా కోశాధికారి మంగ నర్సింలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మేనిఫోస్టో లో ప్రకటించిన విధముగా పీఆర్సీ తో పాటు అయిదు డీఏ లను ప్రకటించాలని , పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు.లేకుంటే తపస్ ఆద్వర్యం లో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.



## కారుణ్య నియామక పత్రాలను అందజేసిన మంత్రి సీతక్క

-మూడు కుటుంబాల సభ్యులకు నియామక పత్రాల అందజేత

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం ఐటిఈఏ గెస్ట్ హౌస్ లో, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. ఐటీడీఏ పరిధిలో వివిధ కారణాలతో 17 మంది ప్రభుత్వ ఉద్యోగుల మృతి చెందగా, అందులో మూడు కుటుంబాల లబ్ధిదారులకు మంత్రి స్వయంగా నియామక పత్రాలను అందజేశారు. ?విధి నిర్వహణలో ఉంటూ అకాల మరణం చెందిన ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడకూడదనే ఉద్దేశంతో, వారికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఈ కారుణ్య నియామకాలను చేపట్టిందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేశిరామ్ నాయక్, పార్టీ నాయకులు పాలుగొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

అనంతగిరి, మార్చి 22 తెలంగాణ పత్రిక



: ఆరోగ్యం క్షీణించడంతో తీవ్ర మనస్థాపానికి గురైన వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు ఈ దురదృష్టకర ఘటన ఆదివారం మొగలాయి కోట గ్రామానికి చెందిన మార్కపుడి కేశవ తండ్రి వీరయ్య (30) అనే వ్యక్తి గత కొంతకాలంగా విపరీతమైన త్రాగుడుకు బానిస కావడంతో ఆరోగ్యం క్షీణించి లివర్ డ్యామేజ్ కాక మందులు వాడుతున్నప్పటికీ తగ్గకపోవడంతో తీవ్రమైన కడుపునొప్పి రాగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉన్న పురుగుల మందు త్రాగగా చికిత్సకు తీసుకువెళ్లగా సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ చనిపోయినాడు. ఫిర్యాదురాలు భార్య మార్కపుడి రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు పరమించడమైనదని మృతునికి భార్య, ఒక కొడుకు కూతురు కలరని అనంతగిరి ఏఎస్ఐ సి.హెచ్. లింగారెడ్డి తెలిపారు.

## ఇది రైతుప్రభుత్వం..

## రైతు భరోసా నిధుల విడుదల పట్ల హర్షం

-మండల కాంగ్రెస్ నాయకులు జూపెడ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి

ఖమ్మం జిల్లా తెలంగాణ పత్రిక మార్చ్ 22



రైతు భరోసా నిధులను సకాలంలో విడు దల చేసి రైతులకు అండగా నిలవడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపెడ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇది రైతు ప్రభుత్వమని కొనియాడారు. వానాకాలం రైతు భరోసా రైతుల ఖాతా ల్లో తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు జమ చేసి రికార్డు సృష్టించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఆన్నారు. ఎండా కాలం రైతులకు పంటల పెట్టుబడి సాయంగా ఇప్పటి వరకు ఎన్నడూ లేని విధంగా భారీగా నిధులు విడుదల చేయ డం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వా త ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయ డంలో ప్రభుత్వం ముందుందన్నారు. సకాలంలో రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేసిన గౌరవ సీఎం రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి రైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ళు గృహ ప్రవేశంలో పాల్గోన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

-ఎజెన్సీ పల్లెలో నిర్మాణం పూర్తి అవ్వుతున్న ఇందిరమ్మ ఇళ్ళు,ప్రజలలో హర్షాతిరేఖాలు.



ఖమ్మం జిల్లా తెలంగాణ పత్రిక మార్చ్ 22

బిరోనిమడవ గ్రామ ప్రజానికంతో ఎమ్మెల్యే మాటమంతి.బయ్యారం మండలం జగత్రావు పేట గ్రామ పంచాయితి బీరోని మదవ గ్రామం కు చెందిన గంగరబోయిన కలమ్మ-సాయిలు ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణం పూర్తి అవ్వడంతో వారి ఆహ్వానం మేరకు ఈరోజు వారి గృహ ప్రవేశంలో పాల్గోని లబ్ధిధారు కుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేయించి,గ్రామ ప్రజానికంతో మాటమంతి నిర్వహించి వారి దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలు పరిష్కరిస్తానని హామి ఇచ్చిన ఇల్లందు గౌరవ శాసన సభ్యులు శ్రీ కోరం కనకయ్య వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ శ్రీ బానోత్ రాంబాబు బయ్యారం సొసైటి మాజీ చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి జగత్రావు పేట సర్పంచ్ బానోత్ మాహన్ జీ,కొత్త పేట సర్పంచ్ భుక్యా ప్రవిణ్ నాయక్, జగత్రావు పేట ఉప సర్పంచ్ తాటి నర్సింహరావు, మాజీ సర్పంచ్ కారం భాస్కర్, రాంగుండాల సర్పంచ్ మంగిలాల్, కస్తూరి నగరం సర్పంచ్ భుక్యా రవి, చర్లపల్లి సర్పంచ్ బాలక్రిష్ణ, కొండా రాంబాబు, గుగులోత్ రాంబాబు, మహంకాళి నర్సింహచారి, గుగులోత్ గణేష్, సెక్రెటరి లావుడ్యా నరేందర్ తదితరులు పాల్గోన్నారు

# ప్రజల ఆశలు కాంగ్రెస్ బడ్జెట్ నిరాశలు”

-ప్రజల ఆశలు నిరాశపరిచిన కాంగ్రెస్ బడ్జెట్: ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

ఖమ్మం జిల్లా తెలంగాణ పత్రిక మార్చ్ 22

తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన 2026--27 వార్షిక బడ్జెట్ ప్రజల ఆశలను పూర్తిగా నిరాశపరిచిందని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ విమర్శించారు. ఈ బడ్జెట్ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కేవలం అంకెల గారడీతో రూపొందించబడిందని ఆయన అన్నారు. ఖమ్మం నగరంలోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు గణనీయంగా నిధులు తగ్గించారని ఆరోపించారు. గత సంవత్సరం ఎస్సీ సంక్షేమానికి 40,232 కోట్లు కేటాయించగా, ఈసారి 11,784 కోట్లకు తగ్గించారని, ఇదే విధంగా ఎస్టీ సంక్షేమ నిధులను కూడా భారీగా కోత విధించారని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హామీ ఇచ్చినా, బడ్జెట్‌లో కేవలం 3.86 శాతం మాత్రమే కేటాయించడం అన్యాయమని అన్నారు. ఆర్థిక శాఖకు కేటాయించిన నిధుల్లో దాదాపు మొత్తం పాత అప్పులు, జీతాలకు మాత్రమే వెళ్తున్నాయని, అభివృద్ధి పనులకు నిధులు లేకపోవడం విచారకరమన్నారు. రైతు భరోసా, నిరుద్యోగ భృతి, మహాలక్ష్మి పథకం వంటి హామీలకు బడ్జెట్‌లో స్పష్టత లేకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల్లోనే 3.75 లక్షల కోట్ల అప్పులు చేసి, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు చేపట్టలేదని అన్నారు. సీతారామ ప్రాజెక్టు దాదాపు పూర్తయినా, మిగిలిన పనులకు నిధులు కేటాయించకపోవడం రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని పేర్కొన్నారు. బడ్జెట్‌లో కేవలం 6.3 శాతం పెరుగుదల మాత్రమే ఉండడం రాష్ట్ర అవసరాలకు సరిపోదని ఆయన అన్నారు.




సంక్షేమం, ఉపాధి, మౌలిక వసతుల కంటే రాజకీయ ప్రకటనలకు ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే నిధుల మళ్లింపు, సింగరేణి నిధుల వినియోగంపై శ్వేతపత్రం విడుదల చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉపప్రణాళిక నిధులను విడుదల చేయాలని, సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కుల కోసం అన్ని వర్గాల వారు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పద్మశాలీలు విద్య , వైద్య , ఉపాధితో పాటు ఆర్ధికంగా , రాజకీయంగా ఎదగాలి

-తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి

ఖమ్మం జిల్లా తెలంగాణ పత్రిక మార్చ్ 22

ఖమ్మం : పద్మశాలి రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో 4వ వార్షికోత్సవం రిటైర్డ్ ఉద్యోగుల విభాగం అధ్యక్షుడు శ్రీ దుస్సా సత్యనారాయణ అధ్యక్షతన ఐఎంఏ హాల్ నందు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి పాల్గొని మాట్లాడారు . పద్మశాలి అంత ఐక్యంగా ఉండి విద్య , వైద్య , ఉపాధితో పాటు ఆర్ధికంగా , రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు . జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , రిటైర్డ్ ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి పిల్లల మర్రి కొండల్ రావు లు పద్మశాలి సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు . ఈ కార్యక్రమంలో ఐ క్యాంపు , హెల్త్ క్యాంపు , మ్యాజిక్ షో మరియు



రిటైర్డ్ ఉద్యోగులు ఒ సింగర్ శ్రీలక్ష్మి చక్కని పాటలు పాడారు . అష్టలక్ష్మి కార్యక్రమం ద్వారా 8 మంది మహిళలకు లక్కీ డ్రా ద్వారా బహుమతి ప్రధానోత్సవం చేశారు ఇటీవలే రిటైర్డ్ అయినా ఉద్యోగుల్ని సన్మానించడం జరిగినది నిరుపేద పద్మశాలి కుటుంబంలో చనిపోయిన ఏనుగుల రాంబాయమ్మ కుటుంబానికి 8000 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు .ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెండెం జనార్ధన్ , బండారు శీను



యువజన విభాగ అధ్యక్ష కార్యదర్శులు సంపత్ , వీరభద్రం మహిళా అధ్యక్షురాలు గడ్డం సునీత వర్కింగ్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి కందుల రమాదేవి , రిటైర్డ్ ఉద్యోగుల కార్యవర్గ సభ్యులు కందుల సత్యనారాయణ నాగేశ్వరరావు, అప్పారావు ,పారుపల్లి సత్యనారాయణ, దేవరశెట్టి సత్య నారాయణ, ముసునూరు రామారావు, వెంకటేశ్వర్లు , శ్రీనివాసరావు,రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## యారం స్వరూపమ్మ కి నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



ఖమ్మం జిల్లా తెలంగాణ పత్రిక మార్చ్ 22

బూర్గంపహాడ్ మండలం.సదురు లక్ష్మీపురం గ్రామ పంచాయతీకి చెందిన లిఉప సర్పంచ్ “శ్రీ యారం పున్నారెడ్డి” మాతృమూర్తి, మాజీ సొసైటి చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డిదసోదరిమణులు.కుటుంబ సభ్యులు కీ!! శే!! లు “యారం స్వరూప అనారోగ్య కారణాలతో నేడు పరమపదించగా వారి అకాల మరణానికి చింతిస్తూ భౌతికఖాయానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేసిన ఉమ్మడి జిల్లా డిసిసిబి మాజీ డైరెక్టర్ శ్రీ తుళ్లూరి బ్రహ్మయ్య బూర్గంపహాడ్ మండల మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు మహమూద్ ఖాన్, మండల కాంగ్రెస్ నాయకులు కైపు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ ధర ప్రకారం రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించాలి

-సిపిఐ నాయకులు బెజవాడ రవి

ఖమ్మం జిల్లా తెలంగాణ పత్రిక మార్చ్ 22




మధిర సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీ నందు శనివారం అగ్ని ప్రమాదం సంభవించి రైతుల యొక్క మిర్చి నిలువలు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఆరుగాలం పండించి అమ్ముకునేందుకు కోల్డ్ స్టోరేజ్ లో నిలవంచిన మిర్చి నిలువలు అగ్ని ప్రమాదంలో కాలిపోవడంతో రైతన్నల తీవ్ర మనోవేదనకు గురి అవుతున్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యంపై ఉందని ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధర ప్రకారం ప్రతి ఒక్క రైతుకు నష్టపరిహారాన్ని చెల్లించాలని సిపిఐ నాయకులు బెజవాడ రవి డిమాండ్ చేస్తున్నారు. అగ్ని ప్రమాదం ఏ కారణం వల్ల జరిగిన సదరు కోల్డ్ స్టోరేజీలో మిర్చి బస్తాలు నిల్వ ఉంచినటువంటి రైతులకు భరోసానిస్తూ రైతులకు నష్టం కలగకుండా రైతులను ప్రభుత్వం ఆదుకొని అండగా ఉండాలని బెజవాడ రవి సందర్భంగా కోరారు.

## తెలంగాణ విద్య సమితి ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ ఫెయిర్

-ముఖ్యఅతిథి నగర మేయర్ పునకొల్లు నీరజ

ఖమ్మం జిల్లా తెలంగాణ పత్రిక మార్చ్ 22

తెలంగాణ విద్య సమితి ఆధ్వర్యంలో స్వర్ణభారతి ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఎడ్యుకేషన్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథి నగర మేయర్ పునకొల్లు నీరజ హాజరయ్యారు . వారి చేతుల మీదుగా ప్రారంభించటం జరిగింది . ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ యూనివర్సిటీలు ఒకే వేదికలో పాల్గొనటం విద్యార్థులకు తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగం మరియు అన్ని వివరాలు తెలుసుకోవటనికి చక్కని అవకాశం అని అన్నారు . మారుతున్నా కాలాన్ని బట్టి విద్యార్థులు కోర్స్ ఎన్నుకోవడం పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు . ఈ కార్యక్రములో ఐసిఎఫ్ఏఐ మల్లారెడ్డి , కేఎల్ యూనివర్సిటీ , ఏఎంఐటివై పిపిఎస్ యు ఎన్ ఐ ఎం ఎస్ యూనివర్సిటీ తో పాటు పాలు యూనివర్సిటీలు పాల్గొన్నారు . ఈ కార్యక్రమములో తెలంగాణ విద్య సమితి అధ్యక్షులు తారక్ గౌడ్ , కార్పొరేటర్ వైష్ణవి ప్రసన్నకుమార్ , అమరగని వెంకట్ గౌడ్ ,నాగరాజు గౌడ్ ,గణేష్ నాయక్ ,వెంకీ నాయుడు మురళి శ్రీనివాస్ గౌడ్




శ్యామ్ రెడ్డి ,వట్టికొండ శ్రీనివాస్ మరియు విద్యార్థలు తల్లిదండ్రులు పలువురు విద్యావంతులు పాల్గొన్నారు .

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఆరు గ్యారంటీలను అమలు చేయాలని బీఆర్ఎస్ నిరసన





-గన్ పార్క్ అమరవీరుల స్థూపం నుండి అసెంబ్లీ వరకు బీఆర్ఎస్ నిరసన ర్యాలీ
-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు
-నిరసన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు

రంగారెడ్డి, మార్చి 21(తెలంగాణ పత్రిక రంగారెడ్డి జిల్లా ప్రతినిధి):

కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని బాండ్ పేపర్లు ఇచ్చి, గ్యారంటీ కార్డులు పంచి, గెలిచాక అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ వంచిస్తోందని, హామీలను ఎగ్గొట్టి, అబద్ధాలను ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో నిలదీస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గన్ పార్క్ అమరవీరుల స్థూపం నుండి అసెంబ్లీ వరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, మరియు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గన్ పార్క్ నుండి అసెంబ్లీ వరకు ఆరు గ్యారంటీలను అమలు చేయాలని నిరసన ర్యాలీ నిర్వహించారు...

# బహుజన సాహితి ఉత్తమ అవార్డు అందుకున్న కమ్మదనం మాజి సర్పంచ్ కుమ్మరి గూడెం నర్సింహా

రంగారెడ్డి,మార్చి 21(తెలంగాణ పత్రిక రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.):





గ్రామాల్లో ప్రజా సంక్షేమం,రైతుల కోసం నిత్యం కృషి చేయడంతోనే బహుజన సాహిత్య అకాడమీ ఉత్తమ అవార్డు రావడం జరిగిందని, అందులో భాగంగానే అవార్డును అందజేసినట్లు కమ్మదనం గ్రామ మాజి సర్పంచ్ కుమ్మరి గూడ నర్సింలు తెలిపారు. సోమవారం సర్పంచ్ తిరుపతిలో బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, డాక్టర్ యూ.సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ఉత్తమ బహుజన సాహితీ అకాడమీ నేషనల్ అవార్డును కమ్మదనం మాజి సర్పంచ్ కుమ్మరి గూడెం నర్సింలు అందుకున్నారు. ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ,,, గ్రామంలో సర్పంచ్ గా ఉన్నప్పుడు రైతులకు, ప్రజలకు ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్లనే అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు...

# హైదరాబాద్ లోక్ భవన్ లో జరిగిన బీహార్ వ్యవస్థాపక దినోత్సవం (బీహార్ దివాస్) వేడుకలు





-ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా , రాష్ట్ర ప్రథమ మహిళ జానకి శుక్లా.

స్టేట్ బ్యూరో.హైదరాబాద్, (తెలంగాణ పత్రిక

తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా,రాష్ట్ర ప్రథమ మహిళ జానకి శుక్లా , హైదరాబాద్ లోక్ భవన్ లో జరిగిన బీహార్ వ్యవస్థాపక దినోత్సవం (బీహార్ దివాస్) వేడుకలకు ముఖ్య అతిథిలు గా హాజరయ్యారు. రాష్ట్ర ఏర్పాటు,అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన దూరదృష్టి గల నాయకులు,బీహార్ ప్రజలకు గవర్నర్ హృదయపూర్వక నివాళులు అర్పించారు. సభను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తూ, బెంగాల్ ప్రెసిడెన్సీ నుండి 1912 మార్చి 22న రాష్ట్రం ఏర్పడిన సందర్భంగా బీహార్ దివస్ వేడుకల్లో పాల్గొనడం పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బీహార్ రిపబ్లిక్‌లో అంతర్భాగంగా కొనసాగుతోందని, దేశం యొక్క సాంస్కృతిక, ఆధ్యాత్మిక, రాజకీయ, విద్యా వారసత్వానికి విశేషమైన సహకారాన్ని అందించిందని ఆయన పేర్కొన్నారు. బీహార్ యొక్క విశిష్టమైన గతాన్ని హైలైట్ చేస్తూ, నాగరికతకు పుట్టినిల్లు అని గవర్నర్ గుర్తుచేసుకున్నారు. ఇక్కడ నలంద , విక్రమశిల వంటి పురాతన కేంద్రాలు అభివృద్ధి చెందాయి. బుద్ధ గయలోని బోధి వృక్షం క్రింద బుద్ధుడు జ్ఞానోదయం పొందాడు. భారతదేశ మేధో , ఆధ్యాత్మిక ప్రకృతి దృశ్యంపై బీహార్ శాశ్వత ప్రభావం గురించి ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాల మధ్య సాంస్కృతిక మార్పిడి , పరస్పర ప్రశంసల ద్వారా జాతీయ సమైక్యతను పెంపొందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం యొక్క ప్రధాన చొరవ 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తెలంగాణలో బీహార్ దివస్ జరుపుకోవడం భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తికి ఉదాహరణ. వేడుకలలో భాగంగా, బీహార్ గవర్నర్ నుండి ఒక వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. బీహార్ పర్యాటక శాఖ ద్వారా రాష్ట్ర గొప్ప చారిత్రక ,



సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించడం జరిగింది. సాయంత్రం సాంస్కృతిక విభాగంలో సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు , ప్రత్యేక కళాత్మక ప్రదర్శనలు, బీహార్ యొక్క శక్తివంతమైన తత్వాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు, ఎం. దాన కిషోర్, ఐఏఎస్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, విజయ్ కుమార్, ఐపీఎస్ అడిషనల్ డీజీ , ఇంటెలిజెన్స్, లోక్ భవన్ నుండి సీనియర్ అధికారులు, బీహార్ రాష్ట్రం నుండి వచ్చిన అతిథులు హైదరాబాద్‌లో స్థిరపడ్డ వారు పాల్గొన్నారు.

# పేదల పాలిట వరంగా సీఎం రిలీఫ్ ఫండ్ పథకం

-సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే శంకర్.



రంగారెడ్డి,మార్చి 21(తెలంగాణ పత్రిక రంగారెడ్డి జిల్లా ప్రతినిధి):

కాయ కష్టం చేస్తూ పూటగడిపే పేదవాళ్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం అండగా నిలబడుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా ఎంత పెద్ద రోగమైన పేదలు ధైర్యంగా చికిత్స చేయించుకుంటున్నారూ ఒకరోజు పని చేస్తేనే పూట గడిచే పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఫరూక్ నగర్ మండలం దేవుని బండ తండ గ్రామపంచాయతీ తాండ వాసులు మూడవత్ చందులాల్ కేతావత్ శ్రీను ఇద్దరికీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బలరాజ్, గ్రామ ఉప సర్పంచ్ బాదావత్ శ్యామ్ లాల్ గారు కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుమన్ నాయక్ సీపీఐ పార్టీ నాయకుడు ఎం పవన్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు....

# మున్సిపాలిటీలో తై బజార్ బహిరంగ వేలం పాట

-వివరాలు తెలిపిన మున్సిపల్ కమిషనర్ వెంకటేశం.



రంగారెడ్డి,మార్చి 21(తెలంగాణ పత్రిక రంగారెడ్డి జిల్లా ప్రతినిధి):

చేవెళ్ళ నియోజకవర్గం మునిసిపల్ కార్యాలయ ఆవరణలో తై బజార్ నిర్వహణ హక్కుల కోసం బహిరంగ వేలం పాటను నిర్వహించ బడినదని మున్సిపల్ కమిషనర్ మీడియా కు తెలిపారు. మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి దేవర సమత వెంకటరెడ్డి, కమిషనర్ వెంకటేశం పర్యవేక్షణలో ఈ వేలం ప్రక్రియ నిర్వహించటం జరిగింది. ఈ వేలం ప్రక్రియలో డి.శ్రీనివాసరెడ్డి, బి.శివ శంకర్ లు (ఇద్దరు) మాత్రమే పాల్గొనటం జరిగింది. డి.శ్రీనివాసరెడ్డి, ఆర్థిక సంవత్సరం 2026-27 కు సంబంధించి రూ,,1236500.00 తో వేలం దక్కించుకోవడం జరిగిందన్నారు. గత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఈ తై బజార్ నిర్వహణ హక్కులను బి.శ్రీనివాస్ రూ,,1120000.00 కు దక్కించుకోగా, ఈ ఏడాది మునిసిపాలిటీకి అదనంగా రూ,,116500.00 ఆదాయం పెరగడం జరిగింది. ఈ సమావేశంలో మునిసిపల్ మేనేజర్ నరేందర్, మునిసిపాలిటీ సిబ్బంది పాల్గొనటం జరిగింది...

# హరీష్ రావు కృషివల్లే ఈ ఆయిల్ ఫామ్ కర్మాగారం

- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి శ్రావణ్ కుమార్

:హుజురాబాద్:ప్రతినిధి/మార్చి 22.



సిద్దిపేట్ లో ముఖ్యమంత్రి ప్రారంభించనున్న ఈ ఆయిల్ ఫామ్ హరీష్ రావు కృషివల్లే నిర్మాణం జరిగిందని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి శ్రావణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... హరీష్ రావు కృషి ఫలితంగా ఏర్పాటైన ఆయిల్ ఫామ్ కర్మాగారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం మందికి పుట్టిన బిడ్డను మన బిడ్డ అని ముద్దాడినట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. పామాయిల్ మొక్కలను పెంచేందుకు రైతులు ముందుకు రాకపోవడంతో స్వయంగా వారి వద్దకు వెళ్లి నేనున్నానంటూ హామీ ఇచ్చి పామాయిల్ సాగును చేయించారని అన్నారు. పేద ప్రజల ఇండ్లు కూలగొట్టడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ 420 ప్రభుత్వాన్ని, పార్టీని బొంద పెట్టే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. కూలగొట్టడం, చెడగొట్టడం తప్ప ఈ ప్రభుత్వానికి నిర్మాణాలు గానీ, ఆవిష్కరణలు గానీ చేసే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేదని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే హామీలు నెరవేరుస్తామని డబ్బాలు కొట్టిన ఈ చేతగాని ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడిచిన అమలు చేయడం లేదని తెలిపారు.